ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-68	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర

మీనాక్షి పంపులు, మోటార్లు
M/I
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదింపబడినది
Sales Branch: MEENAKSHI INDUSTRIES,
Secunderabad Phone No: 72996
5-1-526/2. Hill Street Ranigunj.
(ARTEX)

112658

సంపుటి : 12 సంచిక 212 * సికింద్రాబాద్ 6—5—1972 శనివారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

యుద్ధవిరమణను ఉల్లంఘించి కాశ్మీర్‌లో పాక్ కాల్పులు

విదేశాల ప్రేరణ ఉందేమోనని పరిశీలక వర్గాల సంశయం

న్యూఢిల్లీ, మే 5 (పి.టి.ఐ యు.ఎన్ ఐ)

కాశ్మీర్‌లోని తిత్వాల్‌కు ఆగ్నేయ దిశగా 10 మైళ్ళ దూరానఉన్న భారత సైనిక స్థావరంపై యుద్ధ విరమణను ఉల్లంఘించి పాకిస్తానీ బలాలు నేడు రెండు పర్యాయాలు దాడి జరిపినవి.

యుద్ధ విరమణ ఉల్లంఘనలు లేగడ పెక్కు జరిగినా ఇది అత్యంత తీవ్రమైన దని భావిస్తున్నారు.

బెటాలియన్ మేరకు సంఖ్యాబలం కల పాక్ వదాతి సైనికదళం శతఘ్నిదళాల మద్దతుతోనహ నేటి ఉదయం దాడి జరిపినది నేటి మధ్యాహ్నం తిరిగి దాడి జరిపినది

నేటి రాత్రి అందిన సమాచారం ప్రకారం పోరాటం ఇంకా కొనసాగుతున్నది.

భారత ఉపఖండంలో సుస్థిర శాంతి సాధనా కృషికై ఉభయదేశాల ప్రత్యేక ప్రతినిధులు రావల్పిండిలో చర్చలు జరిపిన వారంలోగా ఇంత తీవ్రంగా యుద్ధవిరమణ ఉల్లంఘన సంభవించడం ఢిల్లీలోని పరిశీలక వర్గాలకు విస్మయం కలిగించింది

ఐక్యరాజ్య సమితిలో తిరిగి సమస్య లేవదీయడానికి పాకిస్తానీలు ఉద్దేశ పూర్వకంగా ఈ చర్యకు తలపడ్డారా లేక అనాలోచితంగా జరిగిన స్థానిక సంఘటనా అనే సంశయం ప్రబలంగా ఉన్నది

పాకిస్తానీయులు తమకై తామే ఈ చర్యకు పాల్పడ్డారా లేక విదేశాల ప్రోత్సాహం ఉన్నదా అని కూడా కొందరు పరిశీలకులు సందేహిస్తున్నారు.

పరిస్థితి అత్యంత జాగ్రత్తగా గమనిస్తున్నది

గత డిసెంబర్ యుద్ధం తదుపరి భారత దేశం ఏకపక్ష చర్యగా యుద్ధ విరమణ ప్రకటించిన విస్మృత మూడు నెలల్లో పాకిస్తాన్ దానిని ఉల్లంఘించడమే కాక ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదులు చేసింది

ఇటివలి యుద్ధంలో కోల్పోయిన భాగాల పునరాక్రమణకే పాకిస్తాన్ ఈ చర్య జరుపుతున్నదని సైనిక పరిశీలకులు పేర్కొన్నారు

భారత బలాలపై ఆకస్మాత్తుగా దాడి జరపడం ద్వారా దెబ్బతీయాలని కూడా పాకిస్తాన్ తలచి ఉండవచ్చునని వారు భావిస్తున్నారు

సంఘర్షణ జరిగిన పాంతంలో భారత బలాలు సర్వసన్నద్ధంగా ఉన్నదృష్ట్యా, ఈ సంఘటన గురించి ఆందోళన చెందనవసరంలేదని అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు

1965నాటి యుద్ధంలో అదే స్థలంవద్ద బీకరసమరం జరిగింది పాక్ బలాలు కిగేడీసంఖ్యలో వచ్చి కూలా ఏమీ సాధించలేకపోయాయి

భారత-పాక్ శిఖరాగ్ర చర్చలు జరగడానికి నెలరోజులే వ్యవధి ఉన్న తరుణంలో ఈ సంఘర్షణ జరగడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

శిఖరాగ్ర చర్చలు జరిగేలోగా కాశ్మీరులో యుద్ధ విరమణ రేఖను మార్చి ఆ విస్మృత తమ వాదనకు బలం చేకూర్చుకోవాలని పాకిస్తాన్ యోచిస్తుండవచ్చునని పరిశీలకులు పేర్కొంటున్నారు.

పాక్ ఆరోపణ

కాశ్మీర్ లాహోర్ రంగాలలో భారత దేశం యుద్ధ విరమణను ఉల్లంఘించినదని పాకిస్తాన్ నేడు ఆరోపించినది "పాక్ భూభాగాలను ఆక్రమించుకోవడానికి భారత బలాలు యత్నాల ఫలితంగా" పెక్కు సంఘటనలు జరిగినట్లు పాక్ రేడియో ప్రకటించింది

ఉభయపక్షాలకు జననష్టం కలిగిందనీ, కాశ్మీర్ రంగంలో పోరాటం కొనసాగుతున్నదని పాకిస్తాన్ అధికారులు ప్రకటించినట్లు రేడియో పేర్కొన్నది

చండీగఢ్‌లో టీచర్లపై లాఠీచార్జి

చండీగఢ్, మే 5 (యు.ఎన్ ఐ)

జీతాలు హెచ్చించాలనీ, ఉద్యోగ స్థితిగతులు మెరుగు పరచాలనీ కోరుతూ నేడు ఇక్కడ పంజాబ్ విధాన సభ ఎదుట ప్రదర్శన జరుపుతున్న వందలాది పాఠశాలల ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీలు, బాష్పవాయువు ప్రయోగించడంతోనుమారు పాతిక మంది ఉపాధ్యాయులు గాయపడ్డారు

సుమారు రెండు వేల మంది ఉపాధ్యాయులు విధానసభవద్దకు చేరిన అనంతరం శాసనసభ్యులు వినంగినుండగా పోలీసులువచ్చి ప్రదర్శకులను తోసివేయడం ప్రారంభించారనీ, ఉపాధ్యాయులు వత్తిడిచేయడంతో పోలీసులు బలవంతగా జరిపారని సంఘనాయకుడు ఒకరు చెప్పారు.

ప్రదర్శకులు రాళ్ళు రువ్వారనీ, అందువల చర్యతీసుకోవలసివచ్చినదనీ పోలీస్ అధికారి చెప్పారు

20 మంది పోలీసులు గాయపడ్డారనీ వారిలో పదిమంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనీ పోలీసులు చెప్పారు.

పలువురు స్త్రీలతో సహా 150 మంది ఉపాధ్యాయులు గాయపడ్డట సంఘనాయకుడు చెప్పారు.

ఆ సంఘటనపట్ల నిరసనగా పంజాబ్ విధానసభనుండి ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేసారు

మంచినీటి కొరత నివారణకై త్వరలో 13 రిగ్గుల ఏర్పాటు

మునిసిపల్ వ్యవహారాలమంత్రి మానిక్‌రావు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మే 5

మంచినీటి కొరత నివారణకై బావులను తవ్వడానికిగాను రానున్న రెండు మూడు వారాలలో రాష్ట్ర ప్రభుత్వం పద మూడు రిగులను తెప్పిస్తున్నది

మన రాష్ట్రంలో ప్రస్తుతం 64 రిగ్గులు- ఆంధ్ర ప్రాంతంలో 35 తెలంగాణలో 29 పనిచేస్తున్నాయని ఇవికాక ప్రస్తుతం గల బావులను లోతు తవ్వి ఉపయోగార్హంచేయడానికై 21యూనిట్లు పనిచేస్తున్నాయని మునిసిపల్ వ్యవహారాలు, వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ మంత్రి ఎం మానిక్‌రావు నేడు పత్రికలవారికి తెలిపారు

ఒక కోటి 84లక్షలవిలువచేసే 216రిగ్గులను రాష్ట్ర ప్రభుత్వం దిగుమతి చేసుకుంటున్నదని వీనికి అవసరమైన 64లక్షల విదేశ మారక ద్రవ్యంలో 18 లక్షలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినదని మిగతా వేటికి మారక ద్రవ్యాన్నికూడా కేంద్రం నుండి త్వరలో విడుదల చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి మానిక్‌రావు వివరించారు

రాష్ట్ర ప్రభుత్వం ఆర్డరుచేసిన 21 రిగ్గులలో 8 రిగులు అప్పుడే లోడ్‌అయి లేరాయని యునిసెఫ్ రాష్ట్రానికి ఉచితంగా ఐదురిగ్గులను సరఫరాచేయడానికి అంగీకరించినదని మిగతా 13 రిగ్గులు రెండు లేక మూడు వారాలలో రాష్ట్రానికి అందగల పని ఆయన అన్నారు

అఫ్ఘానిస్థాన్ నుండి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఒక రిగ్గునుకొంటున్నది మన రాష్ట్రంలో పనిచేస్తున్న రిగ్గులలో 50 రిగ్గులు వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్వి మిగతా 14 యునిసెఫ్ సరఫరా చేసినవి

ఒక్కొక్క రిగ్గు నెలకు 10 నుండి 15 బావులను తవ్వుతుంది ఇవి 80 నుండి 150 అడుగుల లోతు బావులను తవ్వ

(మిగతా 2వ పేజీలో)

నగరంలో ఉష్ణోగ్రత

హైదరాబాద్ మే 5

గరిష్ఠ ఉష్ణోగ్రత: 38 సెం. డి
కనిష్ఠ ఉష్ణోగ్రత. 26 సెం డి

దొంగరవాణాదారు వాల్కాట్ రిట్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, మే 5 (పి టి ఐ)

1894 సంవత్సరపు పెడీలచట్టంలోని 46 51 నిబంధనలు రాజ్యాంగ బద్ధంకావని అంతర్జాతీయ దొంగరవాణాదారు డేనియల్ హెచ్ వాల్కాట్ పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది

ముజీబ్‌తో శంకర్ దయాళ్ ప్రభృతి నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, మే 5 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ ప్రధాని ముజీబుర్‌రహమాన్‌తో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు శంకర్‌దయాళ్ శర్మ, చంద్రజిత్ యాదవ్, అబ్దుస్ సత్తార్ నిన్న ధాకాలో సమావేశమైనట్టు బంగ్లాదేశ్ రేడియో తెలిపినది

అక్టోబర్ నెలలో ప్రతిపక్ష కాంగ్రెస్ సమావేశం

హుబ్లీ, మే 5 (యు ఎన్ ఐ)

ప్రతిపక్ష కాంగ్రెస్ సమావేశం వచ్చే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో హుబ్లీలో జరుగనున్నట్టు పార్టీ కోశాధికారి శ్రీ సిద్ధలింగప్ప నేడిక్కడ విలేకరులకు చెప్పారు

ఆంధ్రాబ్యాంకు వివాద పరిష్కారానికై ఖాదిల్కార్ చర్చలు

లోక్‌సభలో కె. ఆర్. గణేశ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 5 (పి టి ఐ యు ఎన్ ఐ)

ఆంధ్రా బ్యాంక్ వివాదం కీలకమైన దశకు చేరుకున్నదని, కార్మికమంత్రి శ్రీ ఖాదిల్కార్ యీ వివాద పరిష్కారానికి తీవ్రంగా కృషిచేస్తున్నారని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ కె సూర్యనారాయణ (కాంగ్రెస్) శ్రీ ఇంద్రజిత్‌గుప్తా (సి పి ఐ) అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ కేంద్ర కార్మిక మంత్రి కోశ్యం ఫలితంగా వివాదం ఇప్పుడు ఒకే అంకానికి పరిమితమైనదని శ్రీ గణేశ్ చెప్పారు.

బ్యాంక్ అధికారుల సిబ్బంది సంఘంలో సభ్యులుగా ఉండవచ్చునా అనేఅంశం పైనే ప్రధానంగా యీ వివాదం ఏర్పడినదని. కేంద్ర కార్మికమంత్రి గతరాత్రి 10-30 వరకు బ్యాంక్ మానేజిమెంటు, వివిధ కార్మికసంఘం ప్రతినిధులతోను చర్చలు జరిపారని వివాద పరిష్కారానికి ఒక ఫార్ములా రూపొందిస్తున్నారని శ్రీ గణేశ్ చెప్పారు. శ్రీ ఖాదిల్కార్ తమకృషి కొనసాగించగలరని త్వరలోనే వివాదం పరిష్కారం కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

జూన్ 30వ తేదీలోగా పరిష్కారం కుదరకపోతే మేనేజిమెంట్ తమ ఇష్టం వచ్చిన యూనియన్‌తో చర్చలు జరపడానికి అనుమతించబోమని హామీ ఇవ్వాలని శ్రీ గుప్తా కోరారు

కార్మిక మంత్రిత్వశాఖ యీ అంశాన్నే పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

వివాద పరిష్కారానికి ఒకవంక కృషి జేస్తూనే, తక్షణం సమ్మె విరమణకు ఒక ఫార్ములా రూపొందించాలని మంత్రి శ్రీ బి. ఎస్ మూర్తి సూచించారు

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఇచ్చిన హామీని పురస్కరించుకొని, నేడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు ఏప్రిల్ 26 నుండి సమ్మె విరమించారని శ్రీ గణేశ్ చెప్పారు.

మార్చి 9వ తేదీనుండి సమ్మెచేస్తున్న ఆంధ్రా బ్యాంక్ ఉద్యోగులవల్ల సాధారణంగా ఢిల్లీలోని అన్ని బ్యాంకులలోను సిబ్బంది నేడు రెండు గంటలసేపు సమ్మె చేసారు

ఈ సమ్మెకు పిలుపు ఇచ్చిన అఖిల భారతబ్యాంకి ఉద్యోగుల సంఘం సమ్మె విజయవంతమైనదని ప్రకటించినది బ్యాంక్ సిబ్బంది తమ తమ కార్యాలయాలముందు నినాదాలుచేసూ ప్రదర్శనలు చేసారు

ఆంధ్రా బ్యాంక్ మేనేజిమెంట్‌కు, సిబ్బంది ప్రతినిధులకు గత రాత్రి 11 గంటలవరకు జరిగిన చర్చలవల్ల ఫలితంచేకూరలేదని బ్యాంక్ ఉద్యోగుల సంఘం తెలియచేసినది

దేశంలోని ఇతర పట్టణాలలోని బ్యాంక్ ఉద్యోగులు కూడా నేడు రెండు గంటల సేపు సమ్మెచేసారు

వివాదం పరిష్కారం కాకపోతే 9వ తేదీన గంటసేపు 11వ తేదీన నాలుగు గంటలసేపు దేశవ్యాపంగా సమ్మె చేయాలని బ్యాంక్ ఉద్యోగులు నిర్ణయించుకున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 6వ తేదీన 2 గంటలసేపు. 8వ తేదీన గంటసేపు కూడా సమ్మె చేస్తారు

ముజీబ్ - భుట్టో సమావేశం వార్తపై ఢాకా ఖండన

ఢాకా, మే 5 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్. పాకిస్తాన్ ప్రత్యేక దూతలు గతమాసం బ్యాంకాక్‌లోను, సింహళంలోను రహస్య చర్చలు జరిపారంటూ పాకిస్తాన్ పత్రిక ప్రకటించిన వార్త "పచ్చి అబద్ధ" మని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఖండించినది.

ఈవార్త కేవలం అభూతకల్పన మాత్రమేనని అందులో ఎంతమాత్రం యథార్థం లేదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ప్రత్యేక దూతల స్థాయిలో ఉభయ దేశాల మధ్య రహస్య చర్చలు జరుగాలని అటు పాకిస్తాన్‌నుండిగాని, ఇటు బంగ్లాదేశ్ నుండి సూచనలులేవని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ అన్నారు.

ఇందిరా గాంధీ-భుట్టో శిఖరాగ్ర చర్చలకు ముందుగా భుట్టో-ముజీబ్ సమావేశం జెనీవాలో లేదా వియన్నాలో జరిగే అవకాశాల గురించి వచ్చిన వార్తపై విశ్వాసనీయ పాకిస్తాన్ మొదట బంగ్లాదేశ్‌ను గురించినది చర్చల ప్రవక్తి లేదని ఆయన స్పష్టపరచారు.

అక్టోబర్ నెలలో ఎరువులు లోహాల సరఫరాకు రష్యా సమ్మతి

ఒప్పందంపై ఉభయ దేశాల వాణిజ్య మంత్రుల సంతకాలు

మాస్కో, మే 5 (పి టి ఐ)

1972లో రష్యా నుండి ఇతోధికంగా ఎరువులు, ఇనుము తప్ప మిగిలిన లోహాలు న్యూస్ ప్రింట్ దిగుమతి చేసుకొనటానికై భారత-రష్యా వాణిజ్య ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి

జీవితంపై రోసి శాస్త్రవేత్త ఆత్మహత్య

న్యూఢిల్లీ, మే 5 (యు ఎన్ ఐ)

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో పనిచేసే 36 సంవత్సరాల వయస్సుగల సైంటిస్టు గతరాత్రి ఆత్మహత్య చేసుకున్నారు మన దేశంలోని సైంటిస్టుల దుస్థితిని అందరిదృష్టికి తెచ్చే నిమిత్తం ఆయన ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి

ఆత్మహత్య చేసుకున్న ఈ సైంటిస్టు పేరు డాక్టర్ వినోద్ హెచ్. షా, ఆయన నివసించే నేటి ఉదయం లేవగా తర్వాత పోయి ఉండటాన్ని చూసినది సిలింగ్ పంఖాకు తాడు తగిలించి ఆయన జీబులో ఉరిపోసుకొనిచనిపోయారు ఆయన వాసి పెట్టుకున్న ఉత్తరంలో దేశంలోని ఇతర సైంటిస్టుల దుస్థితిని ప్రపంచప్రజలకి తెచ్చే నిమిత్తం తాను తన జీవితాన్ని త్యాగం చేసున్నట్టు తెలిపారు

డాక్టర్ షా వ్యవసాయ పరిశోధనా సంస్థలో మొక్కజొన్న వంట స్పెషలిస్టుగా పని చేసున్నారు ఆయన అమెరికా విశ్వవిద్యాలయంనుండి డాక్టరేట్ డిగ్రీ పొందారు. డాక్టర్ షాకు భార్య పదినంవత్సరాలు ఏడు సంవత్సరాలు కల ఇద్దరు కుమారులు ఉన్నారు

ఉద్యోగంలో ప్రమోషన్ అవకాశాలు దొరకక నిరాశ నిస్పృహలకులోనయి ఆయన ఆత్మహత్య చేసుకున్నారు పాపం కాదని ఆయన జూనియర్‌కు ప్రమోషన్ ఇవ్వడంలో ఆత్మహత్యకు పాల్పడినారు మూడురోజులుగా ఆహారాన్ని తీసుకొనడం మానివేశారు

భూసంస్కరణలను వ్యతిరేకించేవారిపై ముఖ్యమంత్రి విమర్శ

విశాఖపట్నం మే 5 (యు ఎన్ ఐ)

బలహీనవర్గాలను బలహీనంగాఉంచడం వల్ల సామాజిక సామ్యానికి తీవ్ర ప్రమాదం వాటిల్లగలదని ముఖ్యమంత్రి పి వి నరసింహారావు ప్రకటించారు

సింహాచలం లక్ష్మీపురములో పలు సమావేశాలలో ప్రసంగిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న కొన్నిచర్యలపై గగ్గోలుచేస్తున్న వాళ్ళని ముఖ్యమంత్రి విమర్శించారు ప్రభుత్వం రాజ్యాంగంలో నిర్దేశించిన లక్ష్యం సాధనకే ఈ చర్యలను తీసుకుంటున్నదని ఆయన అన్నారు

నోవలిజం సాధనకు ప్రభుత్వం ఎటి చర్యలు తీసుకొనిదాని యథార్థస్థితిని కొనసాగించాలని కోరేవారున్నారని వారు భూసంస్కరణలకు వ్యతిరేకులని శ్రీ నరసింహారావు తెలిపారు

సింహాచలంవద్ద వ్యవసాయ కూలీలకు బ్యాంకులు ఎట్టిజమానతు లేకుండా ఇచ్చిన రుణాలను ముఖ్యమంత్రి పంచారు హరిజన కాలనీకి శంకుస్థాపన చేశారు. గిరిజన కార్పొరేషన్ నిర్మించిన కొత్త ఇందకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

అదనంగా ఎరువులు లోహాల సరఫరాకు రష్యా సమ్మతి

ఒప్పందంపై ఉభయ దేశాల వాణిజ్య మంత్రుల సంతకాలు

మాస్కో, మే 5 (పి టి ఐ)

1972లో రష్యా నుండి ఇతోధికంగా ఎరువులు, ఇనుము తప్ప మిగిలిన లోహాలు న్యూస్ ప్రింట్ దిగుమతి చేసుకొనటానికై భారత-రష్యా వాణిజ్య ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి

8వ ఆఫ్ఘనుకర్రాయేటా కోటి 30 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి

సోవియట్ నిపుణుల సహాయంతో అమలు జరపనున్న పదేళ్ల పథకం

న్యూఢిల్లీ, మే 5 (పి టి ఐ)

1982 సంవత్సరం ఆఫ్ఘనిస్థాన్ కోటి 30 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి సాధించడానికి పదేళ్ళ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినది

దమురు సహజ వాయువు కమిషన్ నిపుణులు. సోవియట్ నిపుణులు కలిసి పరిశోధన సలిపే ఈ పథకం కింద 1973 నుండి ప్రారంభమయే మొదటి పంచవర్ష ప్రణాళిక ఆఖరుకల్లా సాలీనా 80 లక్షల టన్నుల క్రూడ్ ఉత్పత్తి కాగలదని అంచనా వేసారు

పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే ఈ పథకం గురించి లోక్‌సభకు తెలియజేస్తూ 1978 నాటికి 13 లక్షల మీటర్లు ప్రత్యాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు

క్రూడ్ దిగుమతివల్ల అనేక కోట్ల విదేశ మారక ద్రవ్యం కోల్పోవలసి వస్తున్నందుకు నష్టంతోపాటు తాను కూడా ఆందోళన చెందుతున్నానని మంత్రి అన్నారు

విదేశీ దమురు కంపెనీలను జాతీయం చేయాలని దాదాపు సభ్యులందరూ ఏకగ్రీవంగా చేసిన సూచనను గమనించానని కూడా మంత్రి అన్నారు

చర్చలో లేవదీసిన సమస్య లన్నిటికి సోమవారం నాడు పూర్తి సమాధానంలో జవాబు చెప్పగలనని మంత్రి హామీ ఇచ్చారు

పెట్రోలైన వ్యవహారం పెద్దవారు సంఘం నియమించాలని ప్రభుత్వ సంస్థల పార్లమెంటరీ ఉపసంఘం నివేదికను ప్రభుత్వం తోసి పుచ్చలేదని దర్యాప్తు సంఘం నియామకం జరిగినదని ఆ సంఘం పరిశీలనాంశాలు కూడా పరిమితంగా లేవని దర్యాప్తు అనంతరం తమ కమిషన్ చేసే సిఫార్సులను ప్రభుత్వం తప్పక ఆదరించగలదని మంత్రి హామీ ఇచ్చారు

ఐ ఓ సి అన్ని పైపు దర్యాప్తు సంఘానికి అందజేయడంలేదని సభ్యులు మధ్యన జోక్యం చేసుకొని చెప్పగా దర్యాప్తుకు ఫలానా విషయం సంబంధించినదవునా కాదా? అని తర్కనభర్తనలు సాగడం సహజమేనని ఐ ఓ సి 4000 పైన ప్రభుత్వం 800 పైన కమిషన్‌కు అందజేసినదని మంత్రి చెప్పారు

ఎరువుల పరిశ్రమలో స్వయం పోషకస్థితిని చేరుకోవడానికి చాలదూరంలోఉన్నామని పద్నాలుగేళ్ళలో ఉత్పత్తికి వినియోగానికి సిద్ధ పెద పెరిగి ఏర్పడగలదని కొన్నాళ్ళలో చాలా పాఠకులు పాల్గొంటం కాగలవు కాబట్టి 1976-77 సంవత్సరం నాటికి స్వయం సమృద్ధికి దగ్గరగాచేయాగలవని మంత్రి వివరించారు

పరిశ్రమల కార్పొరేషన్‌గురించి కొన్ని ఫిర్యాదులువచ్చాయని నేరారోపణకు తగు ఆధారాలున్నాయేమో పరిశీలిస్తున్నామని మంత్రి చెప్పారు

ఐ ఓ సి మేనేజింగ్ డైరెక్టరు గత సంవత్సరం లక్షా 15వేల వెడెకిల్ బిల్లు దాఖలుచేశారని అధ్యక్షత్రం చెప్పిన ఫైనాన్స్ డైరెక్టరును తెదరించారని శ్రీ ఉన్నికృష్ణన్ ఫిర్యాదు చేసారు.

ముల్కీ నిబంధనలపై సుప్రీమ్ కోర్టు పరిశీలన

న్యూఢిల్లీ, మే 5 (పి టి ఐ)

ముల్కీ నిబంధనలు చెలవని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెప్పిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వ అపీలు సుప్రీమ్‌కోర్టులో నేడు పరిశీలనకు వచ్చినది

ముల్కీ నిబంధనల చెల్లుబాటు గురించి హైకోర్టు రెండు ఫుల్ బెంచీల మధ్య భేదాభిప్రాయం ఏర్పడిందనీ. రాజ్యాంగ నిబంధనలకు అన్వయం చెప్పడమనే మౌలిక విషయం యిమిడి ఉన్నందున, అపీలుపై రాజ్యాంగ వ్యవహారాల బెంచి విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు.

చేసిన సెలవుల అనంతరం, జూలై 17వ తేదీన సుప్రీమ్‌కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తన వాదనను తిరిగి కొనసాగించవచ్చునని న్యాయమూర్తి శ్రీ కె. ఎస్. హెగ్డే ఆదేశించారు.

పోలీసును మోసగించ యత్నించిన సినిమా సిబ్బంది

బొంబాయి, మే 5 (యు ఎన్ ఐ)

ఆదాయం పన్ను అధికారులు సీలు వేసిన శక్తిసామంత ఫిల్మ్స్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయంలోకి ప్రవేశించడానికి ఐదుగురు ఉద్యోగులు గతరాత్రి విఫల ప్రయత్నం చేసారు

గత బుధవారంనాడు ఈ కార్యాలయానికి అధికారులు సీలువేసారు

సెంట్రల్ బొంబాయిలోని మహాలక్ష్మి లేబొరేటరీస్‌లోని 207 నంబర్ గదిలో ఈ కార్యాలయం ఉన్నది

సీలువేసిన అనంతరం అధికారులు ఇక్కడ ఒక పోలీసుకానిస్టేబుల్‌ను కావలా ఉంచారు

శక్తి సామంత ఫిల్మ్స్‌కు చెందిన ఐదుగురు ఉద్యోగులు తాము లోనికి పోవడానికి ఆదాయంపన్ను అధికారుల నుండి అనుమతి పొందామనీ. కొన్ని పత్రాలను తొలగించి వాటిస్థానే వేరు కాగితాలను ఉంచడానికి కూడా అధికారులు అంగీకరించారని కావలా ఉన్న పోలీసునునమ్మించారు. పోలీసుకు రెండువందలు లంచంగా ఇస్తామని ఆశ కూడా చూపారు ఎప్పటివలె తిరిగిసీలు వేయడానికి కూడా అధికారులు అంగీకరించారని వారు చెప్పగానే తాను సీలు చూడదలిచినటు కానిస్టేబుల్ వారితో అన్నాడు ఇంతలో వారిలో ఒకరు ఇత్తిడి సీసు. తాళంచెవి తెచ్చాడు పరిశీలించగలనని వాటిని తీసుకొని కానిస్టేబుల్ విజిల్ ఊదాడు ప్రక్కన మరో గదిముందు కావలాఉన్న పోలీసులు. వారి గెలుకొనివచ్చి వంచకులను అరెస్టు చేసారు వీనిలో ఒకరు తప్పించుకొని పారిపోయారు.

దీనేశ్ రంగబిహారి ఆమూతుమార్ అక్షయకుమార్, భావా జాన్‌ఎస్సాన్ జనార్దన్‌విలాయ్‌ధర్ నాయర్‌లు అరెస్టయినారు.

పంచాంగం

శనివారం, మే 6

స్వస్తి శ్రీ చాంద్రమాన పరీధావి నామసంవత్సర అధిక వైశాఖ కృష్ణ నవమి ఉదయం గం. 6-02 నిం॥ల వరకు తదుపరి అష్టమి రాత్రి (తెల్లవారుజామున గం 5-40 నిం॥ల వరకు తర్వాత నవమి శ్రవణం పొయుతం 7-18 నిం॥ల వరకు తర్వాత ధనిష్ఠ వర్జ్యం రాత్రి గం 11-17 నిం॥ల నుండి గం. 12-58 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా ఆశుభము.

ఉదయము కీడారంగ సంబంధ విషయములకూ, ప్రయత్నములకూ ఉద్యోగ ప్రయత్నములకూ. పెళ్ళులేవనకూ వ్యాపార సంబంధ విషయములకూ గృహ వసతియందు మార్పులకూ, శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార ఒప్పందములకూ. గృహములు భూములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ పెళ్ళులేవనకూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపార రంగము:- నిండి లాభగారములు. స్థాపులు పేర్లు దర తగ్గును. నూనెలు నూనెగింజలు, వస్త్ర, జనపనార యతాతతముగా నుండును

ఆంధ్రభూమి

శనివారం, 6 మే 1972

ప్రగతి సాధన: ప్రభుత్వ యంత్రాంగం

జాతీయార్థిక వ్యవస్థను తలనుండి తోకవరకూ సంస్కరించడానికి కేంద్రప్రభుత్వం సంకల్పించి, రాష్ట్రప్రభుత్వాలను తొందర చేస్తున్నది:- కడచిన పాతిక సంవత్సరాలలో ఆర్థికంగా దేశం ఎంతప్రగతి సాధించినా, నూతనంగా సృష్టించిన సిరిసంపదలను, సకలవస్తుసముదాయాన్నీ, దూరంనుండి తిలకించడానికి మాత్రమే అత్యధిక జనానికి అనుమతి లభించింది:- నిజానికి వారి శ్రమ శక్తితో సంపద సృష్టిఅవుతున్నది:- ఐనా వారికి మిగిలింది సంపద సందర్శనభాగ్యం ఒక్కటే:- అదనపు సంపదనంతటినీ హక్కు భుక్తం చేసుకోవాలనే అత్యాశ వారికిలేదు:- ఒకవేళ మనసులో ఉన్నప్పటికీ అటువంటికోర్కె తీరదు:- ఒక ధనికవర్గాన్ని తొలగించి, దాని స్థానంలో మరొక ధనికవర్గాన్ని ప్రతిష్ఠించడం సోషలిజమ్ అవుతుందా? ఓంప్రథమం కావలసినది సాంఘిక న్యాయం!- దుర్భర వ్యత్యాసాల సంహారం:- కనీస జీవనావసరాలను బలహీనవర్గాలవారందరికీ విధిగా అందించాలి:- మితిమీరిన సంపదనూ, సౌకర్యాలనూ అత్యల్పసంఖ్యలో ఉన్న గడసరులూ, పెత్తందారులూ, స్వాహాచేయడం సంమవ్యతిరేకచర్య:- ఇంతవరకూ అదేజరుగుతున్నది కనక, ప్రజలలో అశాంతి పెరిగింది:- అంచేత యింకా ఉపేక్షించడం అన్నివిధాలా అరిష్టదాయకమని శ్రీమతి గాంధీగారు గ్రహించి, విప్లవాత్మక సంస్కారాలు ప్రారంభించారు:- రాష్ట్రప్రభుత్వాలను అదిలిస్తున్నారు.

సంపద,- దాని ఉత్పత్తిసాధనాలు:- అది ఒక విభజన:- నగర, పట్టణాలు, గ్రామీణప్రాంతాలు, అవి రెండు క్షేత్రాలు:- రెండింటిలోనూ సిరిసంపదలు ఉత్పత్తి అవుతాయి:- మనదేశంలో వ్యవసాయరంగం అత్యంత ప్రధానమైనది:- రెండవది నగర, పట్టణ క్షేత్రం:- వ్యవసాయేతరమైన సంపదసృష్టి అక్కడ జరుగుతుంది.

గ్రామీణప్రాంతాలలో భూస్వామ్యవిధానాన్ని మార్చడం:- నగరాలలో ఆస్తిపాస్తులకు ఏదోరకంగా పరిమితి విధించడం:- వీటిని మూలసూత్రాలుగా చేసుకొని, పాలకవర్గంవారు ఆర్థిక విప్లవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మూలసూత్రాల శల్యపరీక్ష నేడు అనవసరం:- కూలంకషమైన తర్జనభర్జనలు యీపరకే జరిగాయి:- ఇదొక సమస్య అదికాదు:- పాలకవర్గంవారు కొన్ని సంస్కరణలు చేపట్టారు:- మంచిది:- వాటి ఫలితాలు ఎలా ఉంటాయో ముందు కాలమే నిర్ణయిస్తుంది:- పాలసీలను అమలుచేసే కార్యభారాన్ని పాలకులు ఎవరికో అప్పగించాలికదా:- ఒక పాలసీ రూపొందించినంత మాత్రాన సరిపోతుందా:- దానంతట అదే అమలు జరుగుతుందా:- మనుష్యకృషి అవసరం:- ప్రభుత్వయంత్రాంగం— అనగా: వేనవేల ప్రభుత్వఉద్యోగులు— రంగంలో దిగి పనిచెయ్యాలి వారి చిత్తశుద్ధిపైనా, నీతినిజాయితీలపైనా, తాము చేసేపనిలో తమకు ఉండే నమ్మకంపైనా, ఉత్సాహంపైనా, పాలసీల విజయ వైఫల్యాలు ఆధారపడి ఉంటాయి.

ఉదాహరణకు భూస్వామ్య సంస్కరణలను తీసుకుందాము:- మంచికో, చెడ్డకో పాలకులు ఒక నిర్ణయం తీసుకున్నారు:- నిజంగా చిత్తశుద్ధితో అమలుపర్చాలనే ఉద్దేశం వారికిఉందా, లేక ఇది ఒక "స్టంటు"మాత్రమేనా?- అలా అలోచిస్తే ఎక్కడికి చేరుకుంటాము?- అనుమానించవలసిన పరిస్థితి వచ్చేవరకూ వారి చిత్తశుద్ధిని విశ్వసించుదాము:- కిలకాలం "స్టంటు"లతో కాలక్షేపం చెయ్యడం ఎవ్వరికైనా అసాధ్యం:- నేటి సమస్య అదికాదు:- పాలకులు ఎవరి మీద ఆధారపడాలి?- ప్రభుత్వ సిబ్బందిమీద:- ఉద్యోగులు తల్చుకుంటే, సంస్కరణ కార్యక్రమం భగ్నమవడం క్షణంలోపని.

ఆందోళనకరమైన వృత్తాంతాలు అప్పుడే వినవస్తున్నాయి:- గ్రామస్థాయినుండి సబ్-డివిజన్ స్థాయివరకూ, కొన్నిచోట్ల రెవెన్యూ అధికారులు అహోరాత్రాలు పనిచేస్తున్నారట:- విప్లవాత్మక కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగించడానికా?

—ఎంతమాత్రమూ కాదు:- కేవలం తమ స్వప్రయోజనాల కోసం, స్వార్థం, స్వలాభంకోసం, కిందలుకరిగిస్తున్నారట:- భారీ భూస్వాములు నష్టపడకుండా రెవెన్యూరికార్డులను మార్చి [illegible] చేస్తున్నారట.- సాంఘికన్యాయమూ, సోషలిజమూ బడుగువర్గాల సమున్నతి ఆ గొడవలన్నీ ఉద్యోగుల కెందుకు?- ఒక భారీ భూస్వామికి సంబంధించిన రెవెన్యూరికార్డులు తారుమారుచేసే రెండుమూడు లక్షలు లాభం చూపిస్తే, సదరు భూస్వామి కృతజ్ఞతాపూర్వకంగా తృణమో పణమో తాంబూలంలో పెట్టి యిచ్చుకుంటాడు:- అలాంటి నలుగురికి సహాయంచేస్తే?- ఒక మామూలు ఉద్యోగికి ఓ లక్ష రూపాయలు కిడుతుంది:- సర్కారువారికి ఎన్నేళ్లు చేసినా ప్రయోజనమేమిటి?- లక్ష రూపాయలు కిందట చూడగలడా?- ఉదాహరణగా తరుణం:- కాలా మంది పాలకవర్గాలవారే యథేచ్ఛగా అక్రమధనం ఆర్జిస్తూ, అమాంతం కోటీశ్వరులవుతున్నారు:- చిన్న ఉద్యోగి ప్రలోభాలకు లోబడితే ఆశ్చర్యం దేనికి?- విలువన్నీ చెరిగిపోయిన నేటి తరుణంలో, లంచం తీసుకోవడం అనేది అవినీతిగా ఎవరూ భావించడం లేదు.

ఉద్యోగం పోయినా పరవాలేదు:- లంచాలతో ఒకటి రెండు లక్షలు సంపాదించాక సంతరాయ ఉద్యోగం ఉన్నా ఊడినా ఒకటే:- అలాంటి మానసికస్థితి అందరిలోనూ వచ్చేసింది:- సాంఘిక, రాజకీయ రంగాలలో మహామహులుగా, ప్రజాసేవకులుగా చెలామణీ అవుతున్నవారే బాహాటంగా అక్రమధనం ఆర్జిస్తున్నారు:- పాలకవర్గంవారు చూసీచూడనట్లు ఊరుకుంటున్నారుగాని దురాదాదోమల్ని శిక్షించడానికి వెనుకాడుతున్నారు:- అంతేకాదు, దోమల్ని రక్షిస్తున్నారు.

అభ్యుదయ కార్యక్రమాలను అమలు చేయడానికి నేటి ప్రభుత్వయంత్రాంగం యీషణ్మాత్రమూ పనికిరాదు:- పరిపాలకులు దాని మీదనే ఆధారపడి, ప్రగతి సాధించడానికి ప్రయత్నిస్తున్నారు:- కార్యక్రమాలు విఫలమవుతున్నాయి:- ఇలాంటి యంత్రాంగం చేతిలో కార్యభారం ఉన్నంతవరకూ, ప్రగతిసాధన అసాధ్యం.

ఢిల్లీలో వేదపాఠశాలకు శంకుస్థాపన

న్యూఢిల్లి, మే 5 (పి టి ఐ)

ఢిల్లీలోని రామకృష్ణపురంలో కంచి శ్రీ వేంకటేశ్వర మందిరం ప్రక్కన వేద పాఠశాలకు కేంద్ర గనులు గృహవసతి శాఖ మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ నేడు శంకుస్థాపన చేశారు

వేదాలు, ఉపనిషత్తులు హిందూ మతానికి సంబంధించిన ఇతరపురాతనగ్రంథాలు బోధించే ఈ పాఠశాలకు పదునాలుగవ శతాబ్దపు పండితులగు వేదాంత దేశికుల పేరు పెట్టారు

మన దేశపు సంస్కృతి సంప్రదాయాల పరిపోషణకు ఈ మందిర నిర్మాణం చేసున్న కృషి శ్రీ దీక్షిత్ ఎంతగానో పొగడదగినదని అన్నారు వేదాలలోని విజ్ఞానాన్ని సరళమైన శైలిలో అన్ని భారతీయ భాషలలో అందచేయడం అవసరమని దీక్షిత్ నుడివారు

మందిర నిర్మాణకర్తలు ఈ పాఠశాలలో వేదతరగతులను నిర్వహించుతారు. పార్ట్ టైమ్ కోర్సుగా సంస్కృతాన్ని బోధించుతారు

వేద సంస్కృతిని గురించి వివిధ జాతీయ భాషలలో వందలకొద్దీ పుస్తకాలు ప్రచురించుతారు ఈ సమావేశానికి అధ్యక్షులు ఎన్ రాజగోపాలయ్యంగార్.

పంచాయతీ సంస్థల రద్దు యోచన లేదని మంత్రి వివరణ

విశాఖపట్టణం, మే 5 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేసి యోచన లేదని మంత్రి శ్రీ హయగ్రీవాచారి విన్న ఇక్కడ ప్రకటించారు.

కోస్తా జిల్లాల, జిల్లా పరిషత్ అధ్యక్షుల రెండు రోజుల సమావేశాల అనంతరం మాటాడుతూ, కొన్ని పత్రికలలో పంచాయతీ సంస్థల రద్దుకు సంబంధించి వచ్చిన వార్తలు యదార్థంకాదని శ్రీ హయగ్రీవాచారి చెప్పారు

పంచాయతీరాజ్ సంస్థలు పనిచేసే తీరు మెరుగుపరచడానికి అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు

సూర్యాపేటలో పోలీసు పతేళ్ల సమావేశం

సూర్యాపేట మే 5

సూర్యాపేటలో తొలిసారిగా జిల్లాకాలోని పోలీసు పటేళ్ల సమావేశం మే ఒకటవ తేదీనాడు జరిగినది సమావేశానికి నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జనక్‌రాజ్ అధ్యక్షత వహించారు

పోలీసు పటేళ్ల బాధ్యత గురించి ఆయన వివరించారు ఈ సమావేశంలో ఆ ప్రాంతంలో శాంతిభద్రతల గురించి చర్చ జరిగినది

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు:

ఓవర్ డ్రాఫ్టుల విధానం: నియాజీకి సౌకర్యాలు: కోళ్ల పెంపకంకు రుణాలు

న్యూఢిల్లీ, మే 5 (పి.టి.ఐ.,యు.ఎన్ ఐ)

రూపాయి విలువను మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆర్థిక మంత్రి శ్రీ పి. వి. రఘవన్ నేడు పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు

తమిళనాడులో గత సంవత్సరం ఆదాయం పన్ను అధికారులు 90 కోటాలు జరిపి 92 లక్షల రూపాయల గుప్త ఆదాయాన్ని కనుగొన్నారని సహాయమంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ లోక్‌సభలో శ్రీ ఆర్ లక్ష్మీనారాయణ్ ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

అధికారులు సోదాచేసిన ఇళ్లలో చలనచిత్ర నటి హేమమాలిని, ప్రముఖ డి ఎమ్ కె నాయకుడు రామ్ అరన్ గన్నల్ కూడా ఉన్నారు

అనుబంధ ప్రశ్నలద్వారా పన్నులు ఎగవేసే వారికి సహాయపడుతున్నట్లు శ్రీ గణేశ్, శ్రీ పి సి వర్మపై ఆరోపణ చేసారు శ్రీ వర్మ ఇందుకు ఆక్షేపణ తెలిపారు

శ్రీ వర్మ తన సభలో చెప్పదలచిన సమాధానాన్ని రహస్యంగా ప్రభుత్వానికి అందజేసి ఉంటే, అధికారులు వర్మ తీసుకోవడానికి వీలు కలిగి ఉండేదని శ్రీ గణేశ్ అన్నారు.

స్పీకర్ ఎన్నిసార్లు హెచ్చరించినా విన కుండా శ్రీ వర్మ కొందరు వ్యక్తుల పేర్లు చెప్పి, వారివద్ద అపారంగా గుప్తధనం ఉందని తెలియజేసారు

క్రూడ్ ఆయిల్ ధరలు

విదేశీ దుర్మరుకంపెనీలు క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయనడం ధరలు పెంచడానికి ఒక సాకు మాత్రమేనని పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ గోఖలే ఈ వేళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు నూనె ఎగుమతిదారే కంపెనీలు, దేశాలవారు ఈ విషయంలో ఒకటైనారనీ, భారత దేశంలోని విదేశీ కంపెనీలు కూడా వారిలో లాలూచీ పడినట్లు అనుకోవడానికి అస్కారం ఉన్నదనీ ఆయన శ్రీ లక్కప్ప ప్రశ్నకు సమాధానంగా చెప్పారు ఈ పరిస్థితి అనంతరం కరంగా ఉందనీ ధరలు పెరగకుండా చూడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదనీ శ్రీ గోఖలే అన్నారు

యూనివర్సిటీలో వ్యసనపరులు

ఢిల్లీ విశ్వ విద్యాలయంలో మందులకు అలవాటుపడిన వ్యసన పరులను ఇతర విద్యార్థులనుండి వేరుచేయడానికి చర్యలు తీసుకొంటున్నట్టు హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కె నీలమణి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఎయిరిండియా

ఎయిరిండియా వారి 747 బోయింగ్ విమానంలో ప్రయాణించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని పౌర విమాన యాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రకటించారు. క్రిందటి సంవత్సరం నగదున 847 శాతం సీట్లు భర్తీ అవుతుండేవని, ఈ యేడాది ఈ సంఖ్య 58 శాతానికి పెరిగిందని డాక్టర్ కరణ్ సింగ్ వివరించారు,

మందుల ధరలు

1970 సంవత్సరం మందుల ధరల కంట్రోల్ ఉత్తర్వు అమలులోకి వచ్చిన తర్వాత మందుల ధరలు రెండునుండి 54 శాతం వరకు తగ్గాయని పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ గోఖలే శ్రీ గంగదేవ్ ప్రశ్నకు సమాధానంగా తెలియచేసారు

ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చిన తర్వాత ధరల పరిస్థితిని పరుత్వం జాగ్రతగా గమనిస్తున్నదని శ్రీ గోఖలే వివరించారు.

ప్రైవేటు రంగంలోని కంపెనీలలో రెండువేల రూపాయల కంటె ఎక్కువ జీతాలు తీసుకుంటున్న విదేశీయులు 146 మంది ఉన్నట్లు మంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ లోక్‌సభలో చెప్పారు. విదేశీ ప్రైవేట్ కంపెనీలలో ఇంత జీతాలు తీసుకుంటున్న భారతీయుల సంఖ్య 8209

గత సంవత్సరం జనవరి నెలారంభం నాటి లెక్కలు ఆధారంగా శ్రీ గణేశ్ ఈ వివరాలు తెలియజేసారు.

జనరల్ నియాజీకి ఇచ్చిన సౌకర్యాలు

ప్రస్తుతం మనదేశంలో యుద్ధ ఖైదీగా ఉంటున్న పాకిస్తానీ సేనాని జనరల్ ఎ ఎ కె నియాజీకి, పాకిస్తాన్ ప్రభుత్వం నియమించిన కమిషన్ కు బాబ్జాలం సమర్పించేందుకు సైనోగార్పర్ సౌకర్యం కల్పించినట్టు రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ వి. సి శుక్లా లోక్‌సభలో తెలియజేసారు

జనరల్ నియాజీని, ఆయన విజ్ఞప్తిపై ప్రత్యేక సౌకర్యాలు కల్పించారా అన్న ప్రశ్నకు మంత్రి లేదని సమాధానమిచ్చారు

విదేశీ సహాయం

బాలుగవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో 2425 కోటి రూపాయల విదేశీ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నట్టు ఆర్థిక మంత్రి శ్రీ రఘవన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు యేడాది ఒకసారి మాత్రమే విదేశీ సహాయ వినియోగాన్ని గురించి అంచనా వేయడం పొరపాటవుతుందనీ, అందువల్ల నాలుగవ ప్రణాళిక మిగతా రెండు సంవత్సరాలలో పరిస్థితిని గురించి ఇప్పుడే చెప్పడం కాదని ఆయన వివరించారు.

విదేశీ సహాయంపై ఆధారపడటం తగినదని దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటం ఇందుకు కారణమనీ శ్రీ రఘవన్ అన్నారు

లోక్‌సభలో శ్రీ తిరుమల తిరుపతి ప్రశ్నకు సమాధానమిస్తూ మనదేశానికి సహాయాన్ని పునరుద్ధరించడానికి అమెరికా ఇంకా నిర్ణయం తీసుకోలేదని శ్రీ రఘవన్ అన్నారు

కొన్ని ముఖ్యమైన రంగాలలో కొన్ని ఇతరదేశాల నుండి ప్రభుత్వం సహాయాన్ని కోరుతున్నదనీ, సమాధానం లేని సందర్భంలో ఉన్న వనరులతో జరుపుకొంటున్నామని ఆయన శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఓవర్‌డ్రాఫ్టులు

వరుసగా ఏడు రోజులపాటు ఓవర్ డ్రాఫ్టు తీసుకునే ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా రిజర్వుబ్యాంకు అనివార్యంగా హెచ్చరికలను అవిచ్ఛిన్నంగా ఉంటుందని శ్రీ కె ఆర్ గణేశ్ లోక్‌సభలో ఇదరు సభ్యుల ప్రశ్నకు లిఖితంగా సమాధానమిచ్చారు

ఓవర్ డ్రాఫ్టులకు సంబంధించి కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు తన వైఖరిని తెలియజేస్తూనే ఉన్నదనీ, ఓవర్ డ్రాఫ్టుల విధానాన్ని పునఃసమీక్షించే దూరాలోచిందామనీ, కొత్త విధానం ఈనెల ఒకటో తేదీనుండి అమలులోకి వచ్చినదనీ ఆయన చెప్పారు.

కోళ్ళ పెంపకం రుణాలు

కోళ్ళ పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేసుకొనే నిమిత్తం భూములులేని పేదలకు స్వంత పూచీకత్తుపై చిన్న రుణాలు ఇచ్చేటట్టు రిజర్వుబ్యాంకు చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది

ఆర్థిక మంత్రి శ్రీ రఘవన్ ఒక ప్రశ్నకు లిఖితంగా ఈ సమాధానమిస్తూ, బ్యాంకింగ్ కమిషన్ నివేదికలో సిఫార్సులను పరిశీలించేటప్పుడు ఈ సమస్యను పరిశీలిస్తామని ఆయన చెప్పారు

తుపాను హెచ్చరిక రేడార్లు

తుపానులు వచ్చే ప్రమాదం ఉన్న పాంతాలలో వెంకట్లే ఎనిమిది రేడార్లు లోనూ ఒకటి విశాఖపట్టణంలో వెంకట్లు పట్టు తుంగి కరణ్‌సింగ్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

దేశంలోకెల్లా అధిక ధనాఢ్యుడు

న్యూఢిల్లి, మే 5 (పి టి ఐ)

రెండు సంవత్సరాల కితం అందచేసిన ఆదాయంపన్ను లెక్కల వివరాలను అనుసరించి మార్వాడీకాలనివిడి బొగులె భారత దేశంలో అందరికన్నా ధనవంతుడని చెప్పారు బోగులె తనకు 6 కోటి 4 లక్షల విలువచేసే ఆస్తి ఉన్నట్టు తెలియచేశారు. ఎల్ ఐ బొగులె అనే మరో అతను తన ఆస్తి విలువ రెండు కోట్లని లెక్కలు అందచేశాడు ఈ ఇదరి ఆదాయంపన్ను లెక్కల వివరాలు పరిశీలనలో ఉన్నాయి

ప్రస్తుత నిజాం మీర్‌బర్కత్ అలీఖాన్ 79 లక్షల ఆస్తి ఉన్నట్టు లెక్కలు అందచేశారు. పూర్వపు నిజాంకి కె ఉస్మానలీ ఖాన్ ఎసేట్ ఆయన ఏర్పరచిన ట్రస్టులు 18 కోట్ల రూపాయలకు మించిఉన్నాయి ట్రస్టు ప్రతినిధిగా ప్రస్తుత నిజాంకు సంక్రమించిన సంపదను మాత్రమే మదింపు చేయడం జరిగినది అయన స్వంత ఆస్తిని మదింపు చేయవలసి ఉన్నది.

అధిక సంపన్నులుగా భావించే బిర్లాలు, టాటాలు, దాల్మియాలు, జైన్‌ల పేర్లు నేడు లోక్‌సభకు అందచేసిన 25 లక్షలకు మించిన ఆస్తికల సంపన్నుల జాబితాలో లేవు 25 లక్షలకు మించిన ఆస్తికలవారు మన దేశంలో 518 మంది ఉన్నట్టు ఈ జాబితా తెలియచేస్తున్నది.

బిర్లాలు, టాటాలు, జైన్‌ల కుటుంబాలు కొన్ని మాత్రం 25 లక్షలనుండి 80 లక్షల ఆస్తిని కలిగిఉన్నట్టు ఈ జాబితాపల తెలుస్తున్నది.

50 లక్షలకు మించిన ఆస్తి ఉన్నట్టు ప్రకటించబడిన 9 మందితోనహా 21 మంది సంపన్నులు గోవాలో ఉన్నట్టు ఈ జాబితా వల్ల వ్యక్తమవుతున్నది.

పేజీలు పెంచడానికి హిందుస్తాన్ టైమ్స్‌కు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లి, మే 5 (పి టి ఐ)

వది పేజీలకు మించి అచ్చువేసుకోవడానికి హిందుస్తాన్ టైమ్స్ పత్రికకు సుప్రీంకోర్టు నేడు అనుమతి నిచ్చినది

టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన పద్ధతిలోనే ఈ అనుమతికూడా ఉంది

ఐయిట మార్కెటులో కాగితం కొనలేమని, కోటాను ఇతర ప్రచురణలకు కేటాయించమని 1971-72 సంవత్సరములో మా దిరిగానే ఎక్కువ పేజీలు అచ్చువేయగలమని పత్రికాధిపతి న్యాయవాది శ్రీ ఎ కె. సేన్ హామీ ఇచ్చిన తరువాతనే సుప్రీంకోర్టుపై ఉత్తర్వు జారీ చేసింది సూపర్నంటలు కేటాయించు ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని. పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరమని పత్రికా మేనేజ్‌మెంటు పిటిషనులో పేర్కొన్నది.

భూసంస్కరణల అమలులో ప్రభుత్వానికి మద్దతుకై విజ్ఞప్తి

వెనుకబడిన తరగతుల విద్యార్థికాంగ్రెస్‌నాయకుని ప్రకటన

హైదరాబాద్, మే 5

రాష్ట్రంలో తీవ్రమైన భూసంస్కరణలను అమలుపరచనున్న ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు నాయకత్వాన్ని రాష్ట్ర యువకులు ముఖ్యంగా వెనుకబడిన తరగతులవారు పేద ప్రజానీకం బలపరిచినందుకు బాధ బలపరచాలని తెలంగాణా వెనుకబడిన తరగతుల విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులు టి సిద్దులు ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

భూసంస్కరణలను అమలుపరచడంలో మొత్తం భారతదేశంలో పూర్వపు హైదరాబాదు రాష్ట్రం అగ్రాడు ముందంజ వేసినదే ఈరోజు అభ్యుదయకర అగ్రగామిగా ఉన్నదని ఆయన అన్నారు

ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను కాంగ్రెస్ నాయకత్వం అమలు పరుస్తున్నదని భూస్వాములు ప్రతిపక్షపు అభ్యుదయ విధానాలను వ్యతిరేకించడానికి సిద్ధమవుతున్నారని భూస్వాములు లేక వారి ఏజంటులే చేసే దుష్ప్రచారానికి లోనై పోరాదని సిద్దులు రాష్ట్రప్రజలను ఆయన కోరారు

భూసంస్కరణలను అమలు పరచడంలో ప్రభుత్వానికి యువతరంవారు గ్రామీణ ప్రజలు తోడ్పడాలని భూసంస్కరణలను విజయవంతం చేయాలని కోరారు పట్టణ అసులపెరుగుదా ప్రభుత్వంత్వరలోనే పరిమితులను విధించాలని ఆయన అర్థించారు

మీరట్ వద్ద రెండు విమానాలు ఢీకొన్న సంఘటన

మీరట్ మే 5 (పి టి ఐ)

ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలోని హిండన్ విమానాశ్రయం నుండి బయలుదేరిన రెండు విమానికదళం విమానాలు అకాశమార్గంలో ఒకదానిని ఒకటి ఢీకొని తలొకవోటా భూమిపై పడిపోయాయి

ఒక విమానం గజియాబాద్ సమీపంలోని సింగాను గ్రామంవద్ద రెండవ విమానం దిల్లంపూర్‌వద్ద నిర్వహణ స్థితిలో పడి ఉన్నాయని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. పి. రాయ్ చెప్పారు.

నిజామ్‌సాగర్ నుండి నీటి సరఫరాను మెరుగుపరచే మార్గాలపై మంత్రి పరిశీలన

8,9 తేదీలలో ప్రాజెక్టు సందర్శన: చెరకుపంటను కాపాడటానికినీరుపదలాలనిశాసనసభ్యునిఅభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, మే 5

నిజామ్‌సాగర్ ప్రాజెక్టులో ఇసుక మేట వేయడంవల్ల జలాశయ పరిమాణం తగ్గడం వంటి కష్టమైన సమస్యలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించడానికిగాను రాష్ట్ర భారీ జరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ పి నరసారెడ్డి ఈ నెల 8, 9వ తేదీలలో నిజామ్‌సాగర్ ప్రాజెక్టును సందర్శిస్తున్నారు

మంత్రి ఈ విధంగా ప్రాజెక్టు పనుకతట్టు ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించడానికి శ్రద్ధ వహించడం ప్రాజెక్టు ఆయకట్టుదారులకు, చెరకు ఉత్పత్తిదారులకు ఎంతైనా తృప్తినిస్తున్నదని నిజామాబాద్ జిల్లా చెరకు ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షుడు, శాసన సభ్యుడు అయిన శ్రీ ఎం. నారాయణరెడ్డి పేర్కొన్నారు

నిజామ్‌సాగర్ పరిస్థితినిచక్కదిద్దడానికి మంత్రి చర్యలు ప్రారంభించినందుకు శ్రీ నారాయణరెడ్డి చెరకు ఉత్పత్తిదారుల తరపున హర్షం ప్రకటించారు త్వరలోనే ఆయకట్టుదారు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించగలదన్న ఆశను వ్యక్తపరచారు

ఆయకట్టుదార్ల సమావేశం

మంత్రి రాజధర్మాన్ని ఆయకట్టుదార్ల, చెరకు ఉత్పత్తిదారు సమావేశం ఒకటి బాన్స్‌వాడ కమ్యూనిటి హాలులో మే 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేశారు మంత్రి ఆ సమావేశంలో పాల్గొనగిస్తారు. చెరకు ఉత్పత్తిదార్లు ఆయకట్టుదార్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శ్రీ నారాయణరెడ్డి కోరారు

ఈ సందర్భంలో శ్రీ నారాయణరెడ్డి నిజామ్‌సాగర్ ఆయకట్టులో 11 వేల ఎకరాలలో చెరకుపంట ఎండిపోకుండా ప్రభుత్వం చూడవలసిన బాధ్యతనుగురించి ప్రస్తావించారు. గడచిన పక్షం రోజులుగా నీటి సరఫరాలేక ఈ చెరకు బాడులబట్టింది అలాగే పదిలేసే కనీసం మూడు కోటి రూపాయల నష్టం సంభవిస్తుంది అందుచేత ఈ నెలలో ఒకటి రెండు తడులకు నీరు ఇచ్చి ఆదుకోవడం కాపాడవలసిన తక్షణావసరం ఉన్నదని ఆయనఅన్నారు రిజర్వాయర్‌లో ఇప్పుడున్న నీటి నిల్వలోనే ఆయకట్టులోని మొత్తం 27 వేల ఎకరాలకు ఇవ్వజానికి అవకాశం ఉన్నదని తాను భావిస్తున్నట్టు శ్రీ నారాయణరెడ్డి చెప్పారు. అందుచేత ఇప్పుడు సాగు అనుమతించకపోతే లేనిదా అనే విషయంలోకి వెళ్ళకు రైతుల ఇక్కట్లను తీర్చాలని ఆయన కోరారు.

నిజామ్‌సాగర్‌లో ఇసుక మేటలవల్ల లోతట్టు ప్రాంతంలోకొన్నిసరస్సులవంటివి ఏర్పడినాయని వాటిలో నిలిచిపోయిన నీరును దారికి అల్పంచి ప్రధాన జలాశయంలోకి పంపేట్టు చేస్తే అందుబాటులో ఉన్న నీటి పరిమాణం పెరుగుతుందని ఆయన వివరించారు

ఇప్పుడు కావలసినదల్లా కొన్ని కోట్ల వంటనష్టం కాకుండా ఇరిగేషన్ సిద్ధాంతాన్ని పునఃపరిశీలించడమేనని ఆయన అన్నారు

వియత్నాంకు మద్దతు ప్రకటనకై రేపు బహిరంగ సభ

హైదరాబాద్, మే 5

అమెరికన్ సామ్రాజ్యవాద దోరణిని వ్యతిరేకిస్తూ పోరాటం కొనసాగిస్తున్న వియత్నాం ప్రజలకు మద్దతు ప్రకటించేందుకు ఈ నెల 7వ తేదీ ఆదివారం సాయంత్రం 7-30 గంటలకు సికింద్రాబాద్‌లోని అంబేద్కర్ టాకీస్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని, "ఆంధ్రభూమి" పబ్లిక్-ఎడిటర్ శ్రీ ఆర్. వి. బి శర్మ ఈ సభకు అధ్యక్షత వహిస్తారని "డెక్కన్ క్రానికల్" న్యూస్ అండ్ ఫీచర్ ఎడిటర్ శ్రీ జి. వి. కె. మూర్తి, విప్లవ రచయితల సంఘం నాయకులు, ఈ సభలో పాల్గొంటారనీ, అనంతరం నాగిల్ దళం వారు బుర్రకథ వినిపిస్తారనీ పౌరుల కమిటి కన్వీనర్ శ్రీ ఎమ్. టి ఖాన్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

అఖిలభారత బ్యాంకు సిబ్బంది సంఘంపై గోపాలరావు విమర్శ

హైదరాబాద్, మే 5 (యు ఎన్. ఐ)

ఒప్పందాన్ని ఉల్లంఘించి అమలు జరిపేటట్టుగా కేంద్ర కార్మిక మంత్రి ఉత్తర్వు చేయనున్న ఈ తరుణంలో ఒక అంగీకారానికి రావడానికి వెనుకాడుతున్న అఖిల భారత బ్యాంకు సిబ్బంది సంఘాన్ని ఆంధ్రా బ్యాంకు యాజమాన్యం వారు విమర్శించారు

గత 68 రోజులు గా ఆంధ్రాబ్యాంకు సిబ్బంది చేస్తున్న సమ్మెకు పరిష్కారం కుదర్చడానికి రిటేలో జరిగిన త్రిపాక్షిక సమావేశంలో పాల్గొని నేడక్కడికి తిరిగి వచ్చిన ఆంధ్రాబ్యాంకు అధ్యక్షుడు శ్రీ కె గోపాలరావు ఒక ప్రకటనలో పై విధంగా విమర్శించారు

కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యాన ఈ సమ్మె పరిష్కారానికి అఖిలభార

అమెరికన్ టాంకులకు జపాన్‌లో పరీక్షలు: వియత్నామ్‌కు రవాణా

తమ దేశాన్ని ప్రత్యక్ష యుద్ధంలోకి లాగుతున్నారని ప్రతిపక్షాల విమర్శ

టోక్యో, మే 5 (ప్రతి ఐ)

జపాన్‌లోని అమెరికా సాయుధ దళాలకు వియత్నామ్ యుద్ధంలో ప్రత్యక్ష సంబంధం కల్పించేందుకుగాను అమెరికన్ సైనిక విభాగానికి చెందిన అధికారులు ఈ టాంకులను మరమ్మతు చేస్తున్నట్లు అమెరికా సైనికాధికారులు ధృవపరిచారు.

నాగపూర్ యూనివర్శిటీ పరీక్షలలో మూకుమ్మడిగా కాపీ

రజిస్ట్రార్ ప్రకటనపై అధ్యాపక సంఘం ఖండన

నాగపూర్, మే 5 (యు ఎన్ ఐ)

ఈ సంవత్సరం వార్షిక పరీక్షలలో మూకుమ్మడిగా కాపీలు జరగలేదని నాగపూర్ విశ్వవిద్యాలయ రజిస్ట్రార్ చేసిన ప్రకటనను విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘం ఖండించింది. సరికాదని ఖండించారు. పరీక్షలను నిర్వహించడంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం లోపాలను కప్పిపుచ్చడానికి ఇటువంటి ప్రకటనను అయన చేశారని నిష్పాక్షిక కమిటీనివిర్చాలి దేనే మూకుమ్మడిగా కాపీ జరిగినది లేనిదిఅధ్యాపకులే దర్యాప్తు చేయగలదని అధ్యాపక సంఘం పేర్కొన్నది. అవసరమైతే పరీక్షలనుమళ్ళీ జరిపే విశ్వవిద్యాలయం సాయిని కాపాడాలని కూడా ఈ సంఘం సూచించినది.

కంటోన్మెంట్ వాసుల అభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 5

కంటోన్మెంట్ పాంత వాసుల అభివృద్ధికోసం ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని పెద్దూల్లకులాల అసోసియేషన్ కార్యవర్గం మే 3వతేదీన సమావేశమై ముఖ్యమంత్రిని కోరినది.

మైసూర్ రాష్ట్రం పేరు మార్చడానికి నిర్ణయం

బెంగుళూరు, మే 5 (పి టి ఐ)

మైసూర్ రాష్ట్రం పేరు మార్చడానికి తమ మంత్రివర్గం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి దేవరాజ్ ఉర్స్ తెలిపారు.

మైసూర్ విధానసభ వచ్చే సమావేశంలో ఈ సంబంధంగా ఒక బిలును ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రానికి ఏ పేరు పెట్టాలో ఇంకా నిర్ణయించలేదని ఆయన అన్నారు.

మైసూర్‌కు "కరాటక లేక కన్నడ నాడు" అనే పేరు పెట్టే అవకాశం ఉన్నదని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి.

ఖాదర్ సిద్దీఖీపై మాజీ బాహినీ నాయకుల ఆరోపణ

ఢాకా, మే 5 (యు ఎన్ ఐ)

బంగ్లాయిల్‌లో ఖాదర్ బాహినీ నాయకుడు ఖాదర్ సిద్దీఖీ పోటీ ప్రభుత్వాన్ని నడుపుతూ ఫియాత్వాన్ని కలిగిస్తున్నాడని బాహినికి చెందిన 21 మంది కమాండర్లు మొన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.

బంగ్లాదేశ్ విమోచన తరువాత ఖాదర్ బాహినిని రద్దు చేసారు.

ఖాదర్ సిద్దీఖీని "పులి సిద్దీఖి" అని కూడా పిలుస్తారు.

ఆయన అనుచరులు లూటీలు, దొంగతనాలు, దహన కాండలవంటివి నిరాటంకంగా పాల్గొన్నట్లు ఈ 21 మంది కమాండర్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సిద్దీఖీ తన రాజకీయ ప్రయోజనాల కోసం స్థానిక పరిపాలనలో జోక్యం కల్గించుకుంటున్నట్లు వారు ఆరోపించారు.

తమ ఆరోపణలను నమర్థించే అనేక దుస్సంఘటనలను వారు ఉదహరించారు.

సరియైన చర్యలు తీసుకోవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

అల్యూమినియం అక్రమ ఉత్పత్తి: బ్లాక్ మార్కెట్

కమ్యూనిస్టు సభ్యుని ఆరోపణపై దర్యాప్తునకు మంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 5 (పి టి ఐ)

హిందుస్తాన్ అల్యూమినియం కార్పొరేషన్ అనుమతి లేకుండా మూడవ పక్షపు ఉద్యోగాంచి లక్షన్నర టన్నుల అల్యూమినియం ఉత్పత్తి చేసి అదనపు ఉత్పత్తి లాభాలు చూపించలేదన్న పార్టీదులపై సమగ్ర దర్యాప్తు జరపనందగలదని లోక్ సభలో ఒక పత్రపై గనులు ఉక్కు శాఖామంత్రి శ్రీ మోహన కుమారమంగళం ప్రకటించారు.

పరిశ్రమకు వివరాలు తెలియదు అయినా దర్యాప్తు జరపిస్తానని నిచ్చమ అని అయన అన్నారు.

అధికంగా వచ్చిన ఉత్పత్తిని దొంగచాటుగా అక్రమవిక్రయాలు గావించారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్త అన్నారు.

ఆర్. యస్. కంపౌండ్ వాసుల సంక్షేమసంఘం

సికింద్రాబాద్, మే 5

సికింద్రాబాద్ గాంధీనగర్ రామసామి కంపౌండ్ వాసులు మే 3వ తేదీన శ్రీ టి శివలింగం అధ్యక్షతన సమావేశమై ఆర్ ఎస్ కంపౌండ్ వాసుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకుని కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ టి శివలింగం ఉపాధ్యక్షులు: ఎ డి ఎస్ కార్యదర్శి: ఎస్ నందగోపాల్ సహాయ కార్యదర్శి: సి పాచ కోండయ్య, కోశాధికారి: శ్రీ ఎ మోహన్ సభ్యులు శ్రీయుతులు వి బి వాసు జె యస్ దర్శన్. ఆర్ యెల్లయ్య. ఇ సాయమ్మ యస్ నరసింహ కె యస్ కె రాజు, వి. ఏకాశరావు, డి శామ్యుయల్ బి నాగేశ్వరరావు బి నరసింహ.

సాంఘిక ప్రయోజనాల సాధనకై రచయితల కృషి

విశాఖ సమావేశంలో రాష్ట్ర విద్యామంత్రి భాటియా ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, మే 5

ఆర్థికంగా సాంఘికంగా మన దేశం పరిధిలో అభివృద్ధిని సాధించాలో దృష్టిలో ఉంచుకొని రచయితలు తమ రచనలు సాగించాలని రాష్ట్ర విద్యామంత్రి శ్రీభాటియా శ్రీరామమూర్తి అన్నారు.

గత మంగళవారం విశాఖ సాహితీ సమావేశంలో మాటాడుతూ మంత్రి శ్రీ శ్రీరామమూర్తి పై విషయం చెప్పారు.

విశాఖ సాహితీ రేవు కార్మికుల సంఘం, విశాఖ నాటక కళా సమితి, విశాఖ లలిత కళా అకాడమీ, కల్యాణ కళా సమితి ఇత్యాది సంస్థల ప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రి శ్రీ భాటియా శ్రీరామమూర్తిని పూలమాలలతో అలంకరించారు.

రేవు కార్మికుల సంఘం కార్యాలయం వద్ద జరిగిన ఈ సమావేశానికి విధాన పరిషత్ సభ్యుడు శ్రీ జి అచ్యుతరామరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ పరమేశ్వరరావు మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ మల్లాప్రగడ రామారావు సంఘం కార్యకలాపాలను మంత్రికి పరిచయం చేశారు.

శ్రీ అంగరవెంకట కృష్ణారావు సంఘం అదర్శాలను వివరించారు.

వడ్లమాని విశ్వనాథానికి రేపు సన్మానం

హైదరాబాద్, మే 5

సుప్రసిద్ధ రంగస్థల చలనచిత్ర నటుడు వడ్లమాని విశ్వనాథానికి ఈనెల 8వ తేదీన నారాయణగూడలోని వై ఎమ్ సి ఎ హాలులో వివిధనగరంస్థలతరఫున సన్మానం జరుగుతున్నది. సన్మానసభకు శ్రీ జాలూరి విరేశలింగం అధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు పి యల్ ఎన్ శర్మ పోతుకూచి సాంబశివరావు తదితరులు పాల్గొంటారు. ఆదర్శయువ భారతివారు "తలే నాటకం" అనే నాటకాన్ని ప్రదర్శిస్తారు. యస్.యస్. రావు పాలి వారు పార్వతీకళ్యాణం బుర్రకథ చెబుతారు.

పెండ్లిండ్ల సీజన్‌కు ప్రత్యేకంగా

బనారస్, కంచి

చీరెలు

కొత్తస్టాకు యిప్పుడే వచ్చింది

గద్వాల్, ఆర్ని, ధర్మవరం: షిఫాన్, నైలాన్ ఎంబ్రాయిడర్డ్ అందమైన చీరెలు కూడా వచ్చాయి

మీ అభిమానమైన షోరూమ్‌కు వచ్చి మీకు నచ్చినవి తీసుకోండి

మీనా బజార్

అబిడ్‌రోడ్, తిలక్‌రోడ్ కార్నర్. హైదరాబాద్

బనారస్ చీరెలపైన 10% ప్రత్యేక తగ్గింపు గలదు

ఆదాయం పన్నుశాఖ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఎన్నికలు

విజయవాడ, మే 5 (పి టి ఐ)

ఆదాయం పన్నుశాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు నాలుగవ తరగతి సిబ్బంది రాష్ట్రసంఘం ఎన్నికలు ఇటీవల ఇక్కడ జరిగాయి.

కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్ గిరిజాశంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె నరసింహమూర్తి, కోశాధికారి శ్రీ వి లక్ష్మణమూర్తి.

అంబేద్కర్‌కు నగర సభలో జోహార్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, మే 5

సమాజంలో అణగద్రొక్కబడుగున ఉన్న వారికి హరిజన యువకుల అభివృద్ధికి డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ ఎనలేని సేవచేసారని రాష్ట్ర కిడ్నాళాల మంత్రి శ్రీ ఎమ్. ఆర్ శ్యామరావు సన్నాఖ్యాన అన్నారు.

శ్రీమతి గాంధి నాయకత్వంలో వివిధ రంగాలలో పెద్దూలు తరగతుల వారి అభివృద్ధి జరుగుతుందని డాక్టర్ అంబేద్కర్ 81 వ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ వి ఎమ్ సి ఏలో ఏర్పాటైన ఒక సభలో వర్ణించినా అన్నారు.

షెడ్యూలు కులాల, తెగల రాష్ట్ర సంఘం ఆధ్వర్యాన ఈ సభలో ఈ సంఘం శాఖల నాయకులు పలువురు పాల్గొనారు.

ఇండియన్ ఆయిల్ సీడ్స్ కమిటీ డిప్యూటి డైరెక్టర్ శ్రీ సంగీతరావు సభకు అధ్యక్షత వహించారు.

మాజీశాసన సభ్యుడు శ్రీ కె ఆర్ వీరస్వామి కాథలిక్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఈస్టర్ మైకేల్ ప్రభృతులు ప్రసంగించారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి సారంగపాణి నిరుద్యోగ సమస్య గురించి వివరించారు.

బలహీన వర్గాలకు ఉద్యోగాలు కల్పించేందుకు హరిజన మంత్రులు కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

శ్రీ శ్యామరావు మేయర్‌గా చేసిన సేవలను ప్రశంసిస్తూ సంఘం అధ్యక్షుడు శ్రీ బి రామదాసు సన్మానించారు.

బౌద్ధ సన్యాసి శ్రీ శీలా బౌద్ధ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ టాటరావు కాలబెల్ కూడా ప్రసంగించారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

ప్రవీణ, ప్రవేశిక పరీక్షా ఫలితాలు

MADRAS, May 4

The following is the provisional list of register numbers of the candidates who have come out successful in the Praveen Examination held in February last:

Andhra

First Part: First Paper

1088 91 to 95 98
1105 06 10 12 18 36 40 45 51 87 88 96.
1205 08 10 16 19 21 25 33 38 39 41 58 63 64 71 77 92
1403 08 14 19 23 29 31 50 53 59 60 64 66 to 70 81 90 94
1505 06 10 12 13 19 to 21 23 27 32 34 36 43 44 48 59 63 64 66 69 71 72
1608 22 24 32 37 38 45 62 65 66 68 86 97
1710 21 24 25 27 37 38 52 54 56 58 64 66 69 72 76 82 84 to 88 90
1822 41 56 59 60 62 69 77 81 to 87 89
1917 23 48 to 50 66 to 68 76 77 85 97 to 99
2001 04 08 24 28 31 44 49 54 58 64 to 67 70 78 79 81 90 92
2848 49 77
2901 and 92

First Part: Second Paper:

1088 91 to 94 97 99
1104 06 09 10 12 18 22 24 26 42 51 64 67 to 69 81 87 96
1200 03 10 15 17 25 26 31 38 to 40 47 68 71 75 77 97 to 99
1305 08 10 11 24 28 40 45 47 61 64 67 to 69 71 75 88 96 99
1402 03 08 11 14 23 24 29 31 38 41 43 44 50 53 55 58 59 63 to 70
1505 19 20 25 26 34 48 74 75 77
1612 14 31 37 45 46 67 68 89
1703 09 16 23 27 33 38 58 65 67 69 84 to 86 88
1804 19 24 50 51 59 64 74 75 77 80 82 83 85 to 87 89
1904 06 23 24 26 29 34 48 49 53 54 65 68 71 90
2001 32 34 35 41 44 54 57 58 60 62 to 64 66 to 68 74 75 78 79 81 82 88
2848 to 50 and 64

First Part: Third Paper:

1092 to 95 99
1104 06 07 12 18 21 24 26 40 42 45 46 51 69 71 72 87 88 93 96
1206 07 09 10 16 17 24 25 39 41 to 43 48 50 53 57 58 71 77 78 82 88 89 93 94 98
1302 07 08 10 11 16 18 22 to 26 28 36 45 47 49 to 51 55 64 66 69 73 75 76 82 83 86 88 91 92 95 96 99
1401 to 03 08 11 14 19 20 23 29 to 31 38 44 50 53 57 59 63 65 to 70 79 99
1510 12 15 19 to 21 25 to 28 30 to 32 34 to 37 39 43 45 47 to 49 63 64 69 81 to 84
1628 29 37 40 52 62 to 64 66 67 69 70 92 99
1703 09 10 12 18 27 40 59 69 76 77 79 83 85 to 87
1804 32 37 43 48 50 59 60 62 82 84 to 87
1922 23 26 29 36 38 48 to 50 54 66 67 77 80
2001 04 08 24 30 44 58 to 62 64 to 67 70 75 78 81 86 89 92
2848 50 and 2901

Second Part: First Paper

1090 to 93 97 to 99
1102 04 05 18 to 20 22 to 24 26 28 30 to 32 34 35 39 47 52 54 55 66 to 71 73 75 81 85 86 97
1220 26 68 72 97.
1303 09 12 28 31 33 38 56 59 to 62 68 72 81 87 94 96 97
1402 05 to 07 16 28 36 37 39 40 42 48 49 71 73 75 to 77 80 82 86 88 98
1503 04 08 11 22 24 41 42 56 to 59 67 to 69 73 to 75 77 78 86 to 99
1600 02 to 05 07 09 12 to 18 21 22 24 26 38 39 42 46 47 64 65 72 to 74 76 to 80 82
1700 04 05 18 21 23 30 33 35 42 43 45 to 47 50 53 55 61 to 63 65 71 83 88 95 98 99
1800 to 02 08 to 14 18 to 20 23 26 30 40 44 45 49 50 54 63 70 76 79 80 91 93 to 97
1904 05 07 09 to 15 19 25 28 32 35 43 55 59 68 72 75 78 81 86 88 92 94 to 97
2000 03 06 08 09 11 16 17 19 20 22 31 33 40 to 43 45 to 47 50 53 to 55 57 75 79 80 82 84 89 and 2900

Second Part: Second Paper:

1091 to 93 99
1104 05 18 22 28 30 to 32 34 35 39 66 67 73 75 78 81 92
1220 23 26 27 68 72 82
1303 14 44 56 58 to 61 68 70 72 95 97
1400 04 07 17 28 42 48 49 52 71 76 78 98 99
1508 16 18 22 24 51 58 to 60 67 68 74 75 77 86 to 99
1600 02 04 12 to 14 22 24 38 59 65 74 78 to 81
1700 04 20 28 30 33 42 43 50 67 71 73 94 97 98
1802 09 to 12 14 to 21 30 49 57 67 70 71 93 94
1905 07 09 10 12 13 28 35 43 to 45 55 62 67 71 74 83 86 88 91 94 to 96 99
2006 08 to 11 13 16 17 19 20 22 27 36 42 46 47 50 52 53 84 85 89 and 2902.

Second Part: Third Paper:

1089 91 to 93 97 99
1101 02 04 05 16 18 19 22 23 27 28 31 32 35 39 44 47 55 62 66 to 68 71 73 75 77 78 81 82 89 94 97 99
1200 30 31 34 35 37 44 45 56 68 70 72 to 74 97 99
1300 01 03 12 21 28 31 36 58 to 61 68 72 79 87 90 95 97
1400 10 12 21 22 26 28 35 40 42 43 47 to 49 71 80 85 to 87 89 98
1511 16 to 18 22 24 27 40 51 58 65 67 68 74 76 77 86 to 96 98 99
1600 02 04 09 11 to 13 22 24 27 32 38 39 65 71 75 78 to 82 90 97
1700 04 05 13 18 29 30 42 43 50 51 67 68 71 91 97 98
1802 09 to 11 14 18 24 26 29 to 31 40 42 46 49 51 to 53 65 66 79 81 91 to 95
1900 05 06 09 to 15 19 35 45 51 55 57 58 62 67 71 75 83 86 88 93 95 99
2002 06 10 13 15 16 18 21 22 27 33 37 41 42 45 to 53 84 85
2900 and 2902

Third Part (Viva-Voce)

2621 to 53 55 to 69 71 to 99
2700 to 17 19 to 39 42 43 45 to 57 59 to 79 and 2835

The results of the following numbers are withheld:
1601 1722 1803

Pravesika results

The following is the provisional list of the register numbers of the candidates who have come out successful in the Pravesika Examination held in February last:

Andhra

First Class:
1974 2000 2613

Second Class:
1264 to 69 72 to 78 82 85 89 to 93 98
1300 03 07 08 11 to 14 16 to 21 23 to 25 28 to 30 32 34 to 47 52 56 61 66 68 to 70 72 73 76 to 78 80 84 85 87 88 90 94 to 96
1401 02 06 07 11 to 14 16 to 19 22 to 24 27 to 29 31 33 to 37 39 40 42 to 44 46 48 50 to 55 63 65 67 to 72 74 76 77 79 to 81 83 to 87 89 91 93 94 98 99
1500 07 08 11 to 16 19 21 26 27 34 39 45 48 53 54 67 72 74 76 77 83 85 to 87 91 to 93 98 99
1600 01 03 06 08 to 10 13 15 to 17 22 24 25 27 28 30 to 32 36 to 39 41 44 46 50 53 54 63 to 65 67 to 69 71 73 to 80 83 85 86 89 91 to 94 96 97
1701 04 05 09 to 12 18 to 23 25 to 31 33 35 to 43 45 46 49 to 51 53 55 57 to 59 65 66 71 to 73 76 79 to 86 89 91 to 96 98 99
1800 to 02 08 to 12 14 to 23 27 to 31 33 35 to 38 40 to 50 55 to 60 62 63 66 67 69 70 72 74 75 77 80 to 82 84 to 86 89 92 94 97
1900 01 03 to 08 12 14 15 17 22 23 31 33 34 37 39 41 to 43 45 to 47 49 50 52 57 to 60 62 to 66 70 71 73 75 76 78 to 82 85 to 93 95 to 98
2001 02 04 to 06 08 to 16 18 to 21 23 to 32 34 35 37 to 42 45 47 49 to 51 53 to 55 57 to 59 61 to 70 72 73 75 to 79 82 84 87 88 91 93 94 96 98
2101 04 to 07 09 11 14 to 18 21 23 24 26 29 30 32 34 38 to 40 43 46 47 52 62 66 68 69 72 74 79 to 82 90 to 93 96
2204 10 11 27 30 to 32 34 35 38 to 40 42 44 46 47 51 to 53 55 59 62 67 68 70 to 73 75 76 88 98 99
2300 03 05 07 08 15 16 19 to 23 25 26 29 30 32 34 36 37 39 to 41 43 to 46 49 to 51 54 55 60 to 63 74 to 76 78 79 83 86 92 94 96 98 99
2404 07 to 09 11 16 19 to 24 26 27 30 34 38 to 40 42 44 47 to 52 56 57 62 71 73 to 75 78 to 80 83 84 86 87 89 90
2516 to 20 22 25 28 to 30 32 37 48 49 51 56 57 59 60 63 66 67 69 70 72 to 74 78 80 82 to 86 89 to 95 97
2600 to 03 06 to 09 12 16 17 29 31 32
3208 and 3213

Passed in written test only:
1397 1525 1767 1954 2290 2385 2388 2531 2533 and 2534

Completed by Passing Viva-Voce:
1365 1647 1700 1775 1797 2048 2052 2220 2241 2250 2481 2482 2495 2507 2539 2544 2564 and 3204

The results of the following numbers are withheld:
1588 1878 2202 2493 2498 and 2499.

కొడకండ్ల సమితి ఉపాధ్యాయ కార్యవర్గం

కొడకండ్ల, మే 5

రాష్ట్రోపాధ్యాయుల సంఘం కార్యవర్గమునకు ఈ కింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ ఎ రామానుజాచారి ఉపాధ్యక్షులు: శ్రీ కె శంకర్‌రెడ్డి బి ఎ కార్యదర్శి శ్రీ ఆర్ మధుసూదన్ బి ఎ. సహాయ కార్యదర్శి శ్రీ యం శంకరయ్య కోశాధికారి శ్రీ ఎ రాజశేఖరం అధికార సంఘ సభ్యులు శ్రీ కె జగన్నాథం శ్రీ కె శ్రీనివాసరెడ్డి.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి నష్టాలు వచ్చే అవకాశం

లోక్‌సభలో షానవాజ్ ఖాన్ వివరణ

న్యూఢిల్లీ, మే 5 (యు ఎన్ ఐ)

విజయనగరం విశాఖపట్టణం కర్మాగారాల ఉక్కు ఉత్పత్తి వ్యయం మొత్తం మీద ఎక్కువగానే ఉంటుందని అందువల్ల ఈ కర్మాగారాలలో నష్టాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఉక్కు గనులు పెట్రోలియం సహాయ మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

నిపుణుల సిఫారసు ప్రకారం యంత్రపరికరాలు కర్మాగార నిర్మాణ వ్యయం ముడిసరుకుల రవాణా చార్జీలు అధికం కావడంవల్ల ఉత్పత్తి వ్యయం కూడా పెరుగగలదని భావిస్తున్నట్లు శ్రీ దేవేంద్ర సింగ్ గర్బా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉత్పత్తి వ్యయం తగించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

విశాఖపట్టణం కర్మాగారంలో 20 లక్షల టన్నుల మొదటి ఉక్కునకు సమానమైన ఉక్కును ఉత్పత్తి చేస్తుందని మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ కర్మాగారం ఏర్పాటుకు 741 కోటు వ్యయం కాగలదని బెంగాల్ బీహార్‌లో నుండి లోను తెలిడిలను డి ముడి ఇనుము సరఫరా అవుతుందని మంత్రి చెప్పారు.

కాల్పులా!

వెంటనే, వేయండి బర్నాల్

చల్లని, చమ్మని మందు

ASP/B/8-12A

చల్లని చమ్మని బర్నాల్ కాల్పులు, కోతలు, పగుళ్లు, పరుపులు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా నయంచేసి, సూక్ష్మ క్రిములను పటాపంచలుగా నిర్మూలిస్తుంది. బర్నాల్ మంట పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది...పరీక్షిత చర్మాన్ని సరిజేయడంలో ప్రత్యేకత కల్గివుంటుంది.

బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అసంఖ్యాక గృహాలలో విశ్వసనీయమైన నివారిణి.

RENOWNED FOR FLAWLESS PRINTING By Photo Offset

POSTERS, CALENDARS, LABELS, CARTOONS, HAND-BILLS & BOOKS

etc. etc. etc.

KAMAL PRINTERS

1-7-155, BAKARAM, HYDERABAD-20-A P PHONE 73830

విజయ్ మీ కోసమే!

ఘాటైన వారికి ఘాటైన సిగరెట్ మిశ్రమము మరియు రుచి — రెండింటిలోను నిశ్చితమైన విజయం! విజయ్ మీ కోసమే! అభినందనలు.

50 పై.కు 10

క్రొత్త విజయ్

స్పెషల్ సిగరెట్...

మిశ్రమమే దేని విజయం

CMVS-44-234T6

వివిసిటి ఉత్పాదనం

రాజ్యాంగం 29వ సవరణకు జనసంఘ్ వ్యతిరేకత

భాగల్పూర్ మే 5 (పిటిఐ)

రాజ్యాంగం 29వ సవరణ చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని జనసంఘ్ కార్యవర్గం కోరింది. రాజకీయంగాను, ఆర్థికంగాను, నైతికంగాను కూడా యీ బిల్లు సమర్థనీయం కాదని కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

దినవల చిన్నతరహా రైతులకు బాలా నష్టం కలుగుతుందని కూడా జనసంఘ్ వాదించినది.

భూకమతాలపై పరిమితి విధింపులనే జనసంఘ్ భావిస్తున్నదని అయితే యీ పరిమితి ఆదాయం పాతిపదికగా ఉండాలని ఆతీర్మానంలో వివరించారు.

కార్మికుల అవసరాల పాతిపదికగా కనీస వేతనం నిర్ణయించాలని, ఆదాయం పన్ను మినహాయింపు పరిమితి పెంచాలని కూడా కోరారు.

కార్యవర్గ సమావేశానంతరం పారిశ్రామిక కార్యదర్శి శ్రీ జె పి మాథుర్ విలేకరులతో మాట్లాడుతూ సింధ్‌నుండి వలసవచ్చిన 98 వేలమంది హిందూ కాందిశీకులకు పాకిస్తాన్ తిరిగి వెళ్ళవలసినదిగా ప్రభుత్వం ఒత్తిడి చేయకూడదన్నారు.

వీరిని స్వగృహాలకు పంపాలనే ప్రభుత్వం పట్టుబడితే జనసంఘ్ ఆందోళన చేయగలదన్నారు.

వ్యాగన్ కొరతవల్లనే బొగ్గు ఉత్పత్తి తగ్గినట్టు వివరణ

న్యూఢిల్లీ, మే 5 (యు ఎన్ ఐ)

బొగ్గు ఉత్పత్తి 80 లక్షల టన్నులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం వ్యాగన్ల కొరతేనని బొగ్గు ఉక్కు వ్యవహారాల మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

బొగ్గు ఉత్పత్తి ఏప్రిల్‌లోనైనా పెంచవచ్చునని అయితే ఉత్పత్తి అయిన బొగ్గు రవాణాయే ప్రధానసమస్యగా పరిణమించినదని ఆయన అన్నారు. ఈయేడు రైల్వేలు అదనంగా వెయ్యి వ్యాగన్లను కేటాయించాయని యీ పరిస్థితి కొనసాగితే యీ సంవత్సరం బొగ్గు కొరత ఉండదని మంత్రి చెప్పారు.

గుప్తధనం స్వాధీనానికి సినీనటుల ఇళ్లపై దాడుల కొనసాగింపు

పెక్కు గృహాలకు, బ్యాంకు లాకరకు సీళ్లు

బొంబాయి, మే 4 (పిటిఐ)

బొంబాయి సినీ పరిశ్రమలోని అనేకమంది ప్రముఖులకు చెందిన బ్యాంకు లాకరులకు ఆదాయం పన్ను శాఖ వారు సీలు వేసారు.

ఆదాయం పన్ను శాఖ అధికారులు విజిలెన్సు శాఖ అధికారులు నేడు రెండవరోజు కూడా సినీ పరిశ్రమలోని ప్రముఖుల ఇళ్లను సోదా చేసారు.

ఆదాయం పన్ను అధికార్లు గ్రేటర్ బొంబాయినిండా విస్తృతంగా తిరగ సాగారు. అనేకమంది సినీదిగ్రేకర్లు నటులు ఇతర కళాకారుల గృహాలపై "గుప్తధనం" కోసం దాడులు జరిపారు.

అధికారుల నుండి నేడు ఎటువంటి సమాచారం తెలియరాలేదు, అయినప్పటికి నేడు అధికారులు విస్తృత పాతిపదికపై దాడులు జరిపారని. అనేకమంది సినీ కళాకారుల గృహాలపైనేగాక వారి సహచరులు ఉద్యోగుల ఇళ్లపైగూడా దాడులు చేసారని తెలుస్తున్నది.

కొందరు కళాకారుల ఇండ్లకు విజిలెన్సు అధికారులు వెళ్లినప్పుడు "సాహిబ్" గాని 'సాహిబాని' గాని ఇంటిలో లేరని అలాంటి ఇళ్లను సీలుచేసి పోలీసు బందోబస్తు చేసినట్లు తెలుస్తున్నది.

రెండు రోజుల దాడులలో లభ్యమైన అనేక పత్రాల ఆధారంగా ప్రముఖనటుల పదగల గుప్తధనం ఏ బ్యాంకు లాకర్లలో ఉన్నది అధికారులకు గాహ్యమైనదని పన్నులు ఎగవేసిన వారిబ్యాంకు లాకరను సహితం వీటితోపాటు అధికారులు సీలు చేసారని తెలుస్తున్నది.

కొంత డబ్బుతోపాటు అనేక పత్రాలు లభ్యమైనవని అధికారులు ఇంకా పరిశోధిస్తున్నారని తెలుస్తున్నది.

గుండె జబ్బు తెప్పించే ఆదాయం పన్ను

న్యూఢిల్లీ, మే 5 యు ఎన్ ఐ.

ఆదాయం పన్ను అధికారులు తరచివడటం, ఆదాయంపన్ను లెక్కలు దాఖలు చేయవలసి రావడం గుండె జబ్బులకు దారితీయ వచ్చునని అఖిల భారత హృద్రోగ పరిశోధనా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ ఎస్ దీక్షిత్ నిన్న ఇక్కడ అన్నారు.

గుండె జబ్బులకు దారితీసే పరిస్థితుల ప్రభావాలను గురించి మాట్లాడుతూ ఆదాయం పన్ను అధికారులు తరచివడినప్పుడు గుండె జబ్బులు వచ్చిన కేసులు ఉన్నాయని డాక్టర్ దీక్షిత్ అన్నారు. నిజాయితీగా పన్ను చెల్లించేవారు తక్కువ మంది ఉంటారనీ ఎగ వేయవచ్చు ననుకున్న పన్ను చెల్లించవలసి వచ్చినప్పుడు వ నన్నుకు కలిగే ఆందోళనా, ఆవేదనల వల్ల శరీరంలో కొన్ని రకాల పదార్థాలు ఉత్పన్నమై గుండె మీద పని చేస్తాయని ఆయన వివరించారు. ఫలానా గడువులోగా ఫలానా సొమ్ము అందుకోవాలనుకొని వేగంగా పనిచేసే వ్యక్తులకు కూడా గుండె జబ్బులు రావచ్చునని ఆయన అభిప్రాయం వ్యక్తపరిచారు. ప్రతిచిన్న వివరాలకు బెంబేలు పడే వ్యక్తులకు గుండెజబ్బుల ప్రమాదం లేదని ఆయన వివరించారు.

తగవులాడుతూ విజ్ఞానం లేక పోవడం మౌలిక జీవిత విలువలు అంతరించడం మానసిక యాతనలకు కారణమని ఆయన వివరించారు.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశానికి ఎంట్రెన్స్ పరీక్ష

హైదరాబాద్ మే 5 (ఎ ఎన్ ఎస్)

పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులలో ప్రవేశానికి ముందు ఒక ఎంట్రెన్స్ పరీక్షా పెట్టటానికి ఉస్మానియా యూనివర్శిటి అధికారులు ఒక పథకం తయారు చేశారు.

పరీక్షలలో నకలుచేయడం తదితర అనీతి చర్యలకు పాల్పడటం జరుగుతున్నదని ఈ ఎంట్రెన్స్ పరీక్ష పద్ధతిని ప్రవేశపెడుతున్నారు ఈపథకాన్ని అకడెమిక్ కౌన్సిల్ త్వరలో ఆమోదించ గలదని అనుకుంటున్నారు.

విడిభాగాలను కూర్చి ట్రాక్టర్ల నిర్మాణానికి హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ

కేంద్రానికి రాష్ట్ర మంత్రి రాజారామ్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 5

టెక్టార్ ట్రాక్టర్ల విడిభాగాలను కూర్చి నిర్మించే వర్క్‌షాప్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పడానికి అనుమతిఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ జి రాజారామ్ నిన్న ఇక్కడ పారిశ్రామికాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలిఅహ్మద్‌ను కలసి విజ్ఞప్తి చేసారు. దీనివల్ల ట్రాక్టరు ధర వేయి వరహాలు వందలు తగుతుందనీ పెక్కుమందికి ఉపాధి లభిస్తుందనీ ఆయన వివరించారు.

రాజారామ్ అంతకుముందు ఆహార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి షేర్ సింగ్‌ను కలసి ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సహకార చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి లైసెన్సులు త్వరగా జారీ చేయాలని కోరారు.

ఈసారి భోపాల్‌లో బాలల వేసవి శిబిరం ఏర్పాటు

హైదరాబాద్. మే 5

భారతీయ శిశుసంక్షేమ మండలి వారు ఈసారి బాలల అంతర్జాతీయ వేసవి శిబిరాన్ని భోపాల్‌లో నిర్వహిస్తున్నారు. జూలై 15వ తేదీనుండి ఆగస్టు 16వ తేదీవరకు జరిగే ఈ శిబిరంలో బెల్జియం, నెదర్లాండ్ నార్వే, మెక్సికో, ఫిలిప్పీన్స్ పశ్చిమజర్మనీ అమెరికా, జపాన్, రష్యా, ఆస్ట్రేలియా, స్వీడన్ దేశాలనుండి 11 ఏళ్ల బాలబాలికలు (ఇద్దరు బాలురు ఇద్దరు బాలికలు) ఈ శిబిరానికి హాజరవుతున్నారు.

ఈ శిబిరంలో గడపడానికి మన దేశం నుండి ఒక బాలుడిని ఒక బాలికను ఎంపిక చేయడానికి 22వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి. జూలై 15వ తేదీనాటికి 11 ఏళ్లు ఉన్నవారు అర్హులు. దరఖాస్తులను గౌరవకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ మండలి, 6-3-1247, సోమాజిగూడ చిరునామానుండి పొందవచ్చు. దరఖాస్తులను తిరిగి అదే చిరునామాకు పంపాలి.

యూనుస్‌గూడ బస్తీ కమిటీ

హైదరాబాద్. మే 5

యూనుస్‌గూడ బస్తీ కమిటీ ఈ దిగువ పేర్కొన్న విధంగా ఏర్పడినది.

శ్రీ టి యస్. రామమూర్తి నాయుడు అధ్యక్షుడు శ్రీ యస్ మల్లయ్య ఉపాధ్యక్షులు శ్రీ సి. హెచ్ నారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ శాయన్న కోశాధికారి శ్రీ బుచ్చిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీ యం. వెంకయ్య సంయుక్త కార్యదర్శి.

21 మంది సభ్యులు కూడా ఎన్నికైనారు.

మాడుగుల, పత్తిగడ్డ దేవాలయాల పునరుద్ధరణ

దేవాదాయమంత్రి మూర్తిరాజుకు స్థానికుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, మే 5

ఇక్కడికి సమీపంలోని మాడుగులవద్దనున్న శ్రీ వెంకటరమణమూర్తి దేవాలయం పునరుద్ధరణకై తీసుకొనవలసిన వివిధ చర్యలను గురించి రాష్ట్ర దేవాదాయమంత్రి శ్రీ మూర్తిరాజు అటవీశాఖమంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు గత 2వ తేదీన ఇక్కడ చర్చలు జరిపారు.

మాడుగులకు 15 మైళ్ల దూరంలోని పత్తిగడ వద్దనున్న శ్రీలింగేశ్వరస్వామి దేవాలయాన్నికూడా వారు సందర్శించారు.

ఈ దేవస్థానం అభివృద్ధికై శ్రీ తిరుపతి దేవస్థానం నిధులనుండి 20 వేల గ్రాంటు ఇప్పించగలందులకై ప్రజలు ఆయిద్దరు మంత్రులకూ విజ్ఞప్తిచేశారు. శాము కూడా మరో 20 వేలు ప్రజలనుండి చందాల రూపంలో వసూలుచేసి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని జరిపిస్తామని అక్కడి ప్రజలు చెప్పారు.

తిరుపతి దేవస్థానం చైర్మన్ విధాన పరిషత్ సభ్యుడు శ్రీ సత్యనారాయణ, మాడుగుల నుండి ఎన్నికైన విధానసభ సభ్యురాలు డాక్టర్ శ్రీమతి బి కళావతిమంత్రుల వెంట పర్యటనలో పాల్గొన్నారు.

శ్రీనగర్ అగ్ని ప్రమాదంలో కోటి రూపాయల ఆస్తి నష్టం

శ్రీనగర్, మే 5 (యు ఎన్ ఐ)

ఆభరణాలు, సిల్కుచీరలు మొదలైన 30 దుకాణాలు గత రాత్రి ఇక్కడ సంభవించిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైనాయి. ఆ ప్రమాదంవల్ల కోటి రూపాయల విలువగల ఆస్తి నష్టమై ఉంటుందని అంచనా వేసారు.

ఇంగ్లాండ్ మున్సిపల్ ఎన్నికలలో లేబర్ పార్టీ విజయం

లండన్ మే 15 (ఎ పి)

ఇంగ్లాండ్, హెల్స్‌లలో నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో లేబర్‌పార్టీ మన విజయం పొందించినది.

ప్రస్తుతం అధికారంలో ఉన్న కన్సర్వేటివ్ పార్టీ సుమారు 40 పట్టణాలలో తన ప్రాబల్యాన్ని కోల్పోయినది. కన్సర్వేటివ్ పార్టీకి చెందిన 800 మంది సభ్యులు ఓడిపోయారు.

లోక్‌సభలో పదేపదే కోరం గంట

న్యూఢిల్లీ, మే 5 (పిటిఐ)

లోక్‌సభ సమావేశంలో కోరం లేదని జనసంఘ సభ్యుడు శ్రీ హెచ్ వి కిద్వాయి నిన్న నాలుగుసార్లు స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చారు. శ్రీ కిద్వాయి మొదటిసారి కోరం వసక్తితెచ్చేసరికి సభలో కూర్చోవడమంటే సభ్యుల కిష్టం లేదనీ స్పీకర్ శ్రీ థిల్లాన్ అన్నారు.

కోరం లేకపోతే సభను వాయిదా వేయవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. మళ్ళీ రెండవసారి శ్రీ కిద్వాయి కోరం విషయం గుర్తుచేసారు. స్పీకర్ కించగారు మాటిమాటికి కోరంమాట ఎత్తడం కూర్చత్వమనిపించకూడదన్నారు. సభ్యులు సభలో కూర్చోకుండా బయట తచ్చాడుతూ ఉండడం కూర్చత్వమా అని శ్రీ కిద్వాయి అన్నారు.

కోరం లేదని ఏ సభ్యుడైనా స్పీకర్ దృష్టికి తీసుకురాగానే కోరంగంట మోగడం సభ్యులు లోనికి వచ్చేశారు. కోరం లేదని ఈసారి గంట మోగడంతోటే లోనికి వచ్చిన వారిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకూడా ఉన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ్ బహదూర్ కోపంతో కోరం ఉండేట్టు చూడడం ఒక్కపార్టి బాధ్యత మాత్రమే కాదు ఎంతపెద్ద పార్టియైనా ఒకపార్టీతో అయ్యేపని కాదని ప్రతిపక్షాలకు కూడా అంతే బాధ్యత ఉంది-అని ఆయన అన్నారు.

నేడే చూడండి

పి ఎస్ ఆర్ పిక్చర్స్ సమర్పించు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్

రామకృష్ణ, జ్యోతిలక్ష్మి హిట్స్

తాజ్ మహల్-మల్లేపల్లి

రోజూ 3 ఆటలు. 2-30 6-30 9-30

పి ఎస్ ఆర్ పిక్చర్స్ రిలీజ్

రహస్య

నేడే చూడండి

ఉదయం 10 30 గం.

పెద్దరికాలు

తా: జగయ్య అంజలి గుమ్మడి రేలంగి

సోమవారంనుండి

మంచిమనసుకు మంచిరోజులు

47వ సంయుక్త వారం

కమల్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30 6-30 9-30

24వ సంయుక్త వారం



విజయలక్ష్మి మూవీస్ వారి

అమ్మమాట

నిర్మాత: జి.వి.యస్.రాజు

దర్శకత్వం: టి.రామచంద్రరావు

పోటా పోటీగా బ్రహ్మాండంగా ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ ప్రైజ్ పొందినది

అప్సర రామేశ్వర్ సత్య దిల్ సుఖ్ రాజశ్రీ

లాల్‌దర్వాజ పిర్జాలిగూడ అల్వాల్ బోధన్ జనగామ

ఆటలసమయాలు: 2-30 6-00 9-30

త్వరలో మీ అభిమాన థియేటర్లలో

విడుదల



జెమిని వారి

మంచిరోజులు వచ్చాయి

దర్శకత్వం: బి.వి.ప్రసాదరావు

సంగీతం: ఎస్.పి.బాలు

Prabhat

నేడు రేపు

ఉదయం 11-30 ఆట

బాలరాజు

S.V.S. ANAND ARTS

త్రిమోహినీ ఫిల్మింగ్ రిలీజ్

సోమవారంనుండి "సతీసక్కుబాయి"

ప్రేమనగర్

మొహియుద్దీన్-గంగావతి

అశోక్-మెదక్

విత్తకారులు

"ప్రేమనగర్" శతదినోత్సవం సందర్భంగా మద్రాసులో జరిగిన ఉత్సవాలలో కళాకారులు, సాంకేతిక నిపుణులు పాలొనగా తీసిన ప్రత్యేకరీలుకూడా చూపబడుతోంది

సుధ-శాలిబండ

నేడు రేపు

ఉదయం 11-30 గం॥కు

కదలడు వదలడు

(కొత్త ప్రింటు)

తా: ఎన్ టి రామారావు జయలలిత

విజయలలిత సత్యనారాయణ

జెమిని వారి

కలిసి జీవించి

19వ సంయుక్త వారం!

సుదర్శన్-హైదరాబాద్

రాజేశ్వర్ టాకీస్-సికిందరాబాద్‌లో

సెలెక్టు

కొత్తరం

రామా

వరంగల్

రోజూ 3 ఆటలు 2-45. 6-15, 9-30

-జెమిని రిలీజ్

బాలాజీ-మూసీరాబాద్

నేడు రేపు

ఉదయం 11-00 గంటలకు

దేవత

(కొత్త ప్రింటు)

తా:- ఎన్ టి రామారావు (సావిత్రి, వడ్డాదాదం, గీతాంజలి, బాజీశ్రీ

అప్సర-లాల్‌దర్వాజ

నేడు, రేపు

ఉదయం 11-30దంటలకు

మరో ప్రపంచం

తా. ఎ నాగేశ్వరరావు, సావిత్రి, జమున గుమ్మడి, సూర్యకాంతం

సుదర్శన్

ఎయిర్ కండిషన్డ్

2వవారం ఉదయం 11-30 గం.

ఇద్దరు మిత్రులు (కొత్త ప్రింటు)

తా: ఎ నాగేశ్వరరావు, రాజశులోచన, జి వి నరోజ, శారద, గుమ్మడి పద్మనాభం, రమణారెడ్డి, రేలంగి.

శ్రీలకు ప్రత్యేక తరగతి 60 పైసలకు.

8వ సంయుక్త వారం



ధనిభూషణరావు (నాగమణి) డబ్బు, హెదాగల మనిషి

భవతీపిక్చర్స్

అంతా మనమంచికే

దర్శకత్వం: భాయిమతిరామన్న

బసంత్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

దుర్గా వరంగల్ సుందర్ ఖమ్మం నటరాజ్ మహబూబ్‌నగర్

నవయుగ

ప్రకాష్-మంగళహాట్

నేడు, రేపు

ఉదయం 11-30 ఆట

సుడిగుండాలు

తా: ఎ నాగేశ్వరరావు, సుకన్య

నోబుల్-మల్లేపల్లి

ఉదయం 12-00 గం.

రైతేరాజు

తా: కాంతారావు, అంజలీదేవి, గీతాంజలి

8వ సంయుక్త వారం

ప్రగతి చిత్రాఇంటర్నేషనల్ (మద్రాసు) సమర్పించు

గంగాతేరా పానీ అమృత్

(ఈస్ట్‌మన్‌కలర్)

అశోకకుమార్ రేహమాన్, ప్రాణ్ నవీనసిన్హ్, శత్రుఘ్నసిన్హా.

రూ 3 ఆటలు 3-00, 6-15 9-30

దిల్షాద్-హైదరాబాద్

మినర్వా-సికిందరాబాద్

-శివశ్రీ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి

నితిన్ ఫిల్మ్స్:

జరూరత్

(ఈస్ట్‌మన్ కలర్)

(పెద్దలకుమాత్రమే)

రచన, దర్శకత్వం: బి. ఆర్. ఇషారా సంగీతం: బ్రిజ్ భూషణ్

కూర్పు, నిర్మాణం: ఐ. ఎమ్. కున్ను

రీనారాయ్, విజయ్‌అరోరా, మన్‌మోహన్ కృష్ణ, అజిత్‌సేన్, జానీవిస్కీ, దన్నీ, దెన్‌జప

పెద్దలకు మాత్రమే!

జరూరత్

ఈస్ట్‌మన్‌కలర్

నేడు, రేపు 4 ఆటలు

లత స్కైలైన్ ఆషా ప్లాజా-సికిందరాబాద్

ఎయిర్‌కూల్డ్ ఎయిర్‌కూల్డ్ ఎయిర్‌కూల్డ్ మ: 12-00, 3-00, 6-15, 9-15

హైదరాబాద్ హైదరాబాద్ హైదరాబాద్

ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్

లత ఉ: 11-00 నుండి 1-00 గంట పా: 4-00 నుండి 6-00 గంటలు

స్కైలైన్-ఆషా ఉ: 11-00 నుండి 1-00 గంట పా: 4-00 నుండి 7-00 గంటలు

ప్లాజా ఉ: 10-00 నుండి 1-00 గంట ఆటలవేళలో

నేడే చూడండి నేడే చూడండి

సుబ్రహ్మణ్యం పొడక్షన్స్

చక్రధారి

(తెలుగు)

సంగమ్

ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

హెలెన్, రాగిణి, వండిరీబాయి, ఎమ్ ఎస్ రాజు, తంగవేలు, వీరప్ప

ఇతర థియేటర్లకోసం వేచిచూడండి

ఉదయశ్రీ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

మావూరి మొనగాళ్లు

తా: కృష్ణ, విజయలలిత, జ్యోతిలక్ష్మి, ప్రభాకరరెడ్డి, విజయచంద్ర, త్యాగరాజు వగైరా

దీపక్ హైదరాబాద్ సాగర్ హైదరాబాద్ చిత్రాణి సికిందరాబాద్

స్వామి-సగర్‌నగర్

నేడు, రేపు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30 గం.

మరి... లక్ష్మి-వరంగల్

-ఉపాధిలిత్

సౌత్ సెంట్రల్ రైల్వే

ప్రకటన

తుపాకూబాబాద్ రైల్వే సేవలలో మా గణకను వార్తాపత్రికల అమ్మకానికి ఇక్స్టాల్ తదుపరుటకు సామర్థ్యం అభిలాషగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు డాక్టరేట్ తో సీలు వేసినకవరులో వుంచి కవరుపైన "సికింద్రాబాద్ రైల్వే సేవలలో వార్తాపత్రికల అమ్మకానికి దరఖాస్తు" అని వ్రాసి దిగువ తెల్పినవారి కార్యాలయానికి 15-5-72 తేదీలోపు పంపవలెను దరఖాస్తులలోపూరి పేరు, అడ్రసు అనుభవం, పుట్టినతేదీ ప్రస్తుతం నిర్వహిస్తున్న వార్తా పత్రికల ఏజన్సీలు, ఇతర వివరాలు పేర్కొనవలెను.

డివిజనల్ కమర్షియల్

సూపరింటెండెంట్,

సౌత్ సెంట్రల్ రైల్వే

సికింద్రాబాద్

[పి యు టు 50]

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు

10-2-2 ఎసిగార్డ్స్ హైదరాబాద్-4

టెండర్ ద్వారా బియ్యం అమ్మకం

ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదోనిలో (203 టన్నులు) వెలూరులో (96 టన్నులు) రేటు గంటలో (311 టన్నులు కరీంనగర్‌లో (28 టన్నులు) కడపలో (28 టన్నులు) నున్న బియ్యం అమ్మకానికి ఆసక్తి కోరుచున్నారు స్టాక్స్ ఆంధ్ర ప్రదేశ్ బయటికి ఎగుమతి చేయవచ్చును

టెండరు పారాలు, సీనియర్ రీజనల్ మేనేజర్ నెం: 10-2-2 ఏసి గార్డ్స్ హైదరాబాద్-4 నుండి 10-5-72 నుండి 18-5-72 వరకు పనిరోజున ఉదయం 10-00 నుండి 5-00 గంటల వరకు రు: 15/- (పదిహేను రూపాయలు) చెల్లించి పొందవచ్చును టెండర్లు రీజనల్ ఆఫీసులో తీసుకొనుటకు ఆఖరు తేది 19-5-72 సాయంత్రం 5-00గంటలు పైనపేర్కొన్న తేది సమయం తర్వాతవచ్చే టెండర్లు పరిశీలించరు టెండరు హైదరాబాద్ సీనియర్ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో 20-5-72 తేది ఉదయం 11-30గంటలకు తెరువబడును

సీనియర్ రీజనల్ మేనేజర్

davp-606(14)/72

భారతీయుల ఆస్తుల పునరుద్ధరణకు ఢాకాను కోరాలని యోచన

(ఆంధ్రభూమి ప్రత్యేక విలేకరి)

1965 భారత-పాక్ పోరాటానంతరం పాకిస్తాన్ స్వాధీనం చేసుకున్నట్లుగా పరిగణించిన భారతీయుల ఆస్తులను వారికి తిరిగి ఇచ్చివేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని కోరే విషయమై భారతీయులు వదిలివెళ్లిన్నదని విదేశీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ నురేంద్ర చారిసింగ్ నిన్న లోక్‌సభలో చెప్పారు

పాకిస్తాన్ ప్రభుత్వం అనేక మంది భారతీయుల ఆస్తులను శత్రు ఆస్తులుగా అప్పటి పాక్ ప్రభుత్వం పరిగణించినదని డాక్టర్ సుశీల నాయర్ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

ఒక సోరికర్మ తాత్కాలిక పెర్సోనల్ జాతివారికి రిజర్వు అయినది జీతం రు: 110-8-181-4-165-ఇబి 4-176-5-18. వయస్సు: 18-26 సంవత్సరాలు యోగ్యతలు: ముఖ్యమైనవి.-

సమర్థ టెక్నికల్/ఇంజనీరింగ్ డ్రైవర్ ఆపరేషన్ కేటగిరీలో ఒక సంవత్సరం టెక్నికల్ సోర్సులు నిర్వహణలో అనుభవంతో మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్ష కోరదగినది డ్రైవింగ్ నిర్వహణకు 50 వదముల వేగం

పదవికి ఎన్నికైన అభ్యర్థి ఇండియాలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసులో ఎక్కడయిన పనిచేయుటకు సిద్ధపడి వుండవలెను ప్రొబేషన్ 2 సంవత్సరాలు రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ సర్వీసులో లేనట్లు పెర్సోనల్ జాతి అభ్యర్థులు. తాము పెర్సోనల్ జాతివారికి చెందినట్లుగా కాండిడేట్ అభ్యర్థిత్వ యివ్వబడిన సర్టిఫికెట్ మరియు రెజ్యూమె అధికారి నుండి క్యాష్ రసీదు పొంది ప్రతి మార్గం లో 60 కి మీటర్లకు పైన దూరం ప్రయాణం చేసినట్లుగా నివాసం నుండి ఇంటర్వ్యూ ప్రదేశమునకు సమీపమునగల రైల్వేస్టేషన్ నుండి మూడవ తరగతి అసలైన టికెట్లు పొందుటకు అర్హులు

దరఖాస్తులు, దివ్యాంగ రైరెక్టర్ జనరల్, సదరన్ రీజన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా 5-5-449 "మనోరంజన్" హైదరాబాద్-1 అ వ్ర చిరునామాకు 1-6-72 వరకు అందజేయవలెను దరఖాస్తులపైన దూరపరచిన కమ్యూనిటి సర్టిఫికెట్, విద్యార్హత సర్టిఫికెట్, విద్యా యోగ్యతలు, అనుభవం చూపు సర్టిఫికెట్లు జతపరుచవలెను.

davp-606(14)/72

పంచాయతీ సమితుల చట్టం సవరణకు ప్రభుత్వం యోచన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం మే 5

పంచాయతీరాజ్ యంత్రాంగాన్ని సమర్థవంతంగా పని చేసేటట్లు చేయడానికి ఎన్నికల పద్ధతిలో అవసరమైన మార్పులు ప్రవేశపెట్టడానికి త్వరలో పరిషత్తులు పంచాయతీ సమితుల చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి హయగ్రీవాచారి చెప్పారు

కోస్తా జిల్లాల జిల్లా పరిషత్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశంలో నిన్న ప్రసంగించిన శ్రీహయగ్రీవాచారి కొనసాగుతూ అధికారాన్ని గల ఉన్నతాధికార సంఘం అధికారాన్ని గూర్చి పరిశీలిస్తున్నదని. నివేదిక అందిగానే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోబడుతుందని పంచాయతీ సంస్థల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి చర్యలను కూడా యీ కమిటీయే సూచించగలదని చెప్పారు

విశాఖపట్టణం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సీతారామరాజు సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీకాకుళంనుండి గుంటూరువరకు అరు కోస్తా జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కార్యదర్శులుకూడా సమావేశానికి హాజరైనారు. పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎ బాబ్జీ తూర్పు గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్ బి పి. కె. సత్యనారాయణరావు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి కోటేశ్వరరావు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. శివరామ్ డిప్యూటి సెక్రెటరీ ఎం. వి. ఎస్ ప్రసాద్ ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు.

విశాఖపట్టణంజిల్లా పరిషత్ సమావేశములో కూడా శ్రీ హయగ్రీవాచారి ప్రసంగించారు. పంచాయతీరాజ్ సంస్థల విజయానికి ప్రజలసహకారం తప్పనిసరి కావలసి కొనాలని ఆయన అన్నారు

పంచాయతీరాజ్ సంస్థలో అవినీతి స్వజన పక్షపాతాలకు తావు లేకుండా చూడవలసిన అవసరం మనుగడ లేదని శాసన సభ్యులు శ్రీ నన్నపనేని నరసింహారావు అన్నారు.

గజపతి నగరం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ టి నన్నాజీనాయుడు నాలుగు ప్రధానమైన అంశాలను ప్రతిపాదించారు గ్రామపంచాయతీల పాలనా వ్యవహారాలను చూడటానికి గాను పూర్తి కాలం గ్రామసేవకులను నియమించాలని కొరుకుల తప్పకుండా గిడువు పొడిగించాలని రుణాలపై అవధి వడ్డీ రద్దు చేయాలని ఆయన అన్నారు

శ్రీ యర్రులు ఎ అప్పన్నదొర. పి సాంబశివరావు కె వెంకటరావు సి హెచ్ అప్పల నరసింహం. జి సూర్యనారాయణ కూడా ప్రసంగించారు శ్రీ నన్నాజీనాయుడు ప్రతిపాదనలను బలపరిచారు.

బి.ఇ.డి. అభ్యర్థుల సమాధాన పత్రాల రద్దు

హైదరాబాద్, మే 5 (ఎ ఎన్. ఎస్)

యూనివర్సిటి సెంటర్‌లో బి ఇడి పరీక్షకు హాజరైన అభ్యర్థుల కొంతమంది సమాధాన పత్రాలను యూనివర్సిటి అధికారులు రద్దు చేసినట్లు తెలుస్తున్నది. వీరు అవినీతి చర్యలకు పాల్పడ్డారన్న అనుమానంపై ఈచర్య తీసుకున్నారు. వీరంతా పురుష అభ్యర్థులు

కొత్తగా ఉక్కు ఫ్యాక్టరీల ఏర్పాటు బదులు విస్తరణకు యోచన

లోక్‌సభలో మంత్రి కుమారమంగళం వివరణ

న్యూఢిల్లీ, మే 5 (యు ఎన్ ఐ)

కొత్త కర్మాగారాలను నెలకొల్పడం కంటె ఉన్న ఉక్కు ఫ్యాక్టరీలను విస్తృత పరచడానికి తక్కువ వ్యయం అవుతుందనీ. అందువల్ల అవిషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదనీ ఉక్కుశాఖ మంత్రి కుమారమంగళం నేడు లోక్‌సభలో సూచన ప్రాయంగా చెప్పారు

ఒరిస్సాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరతూ శ్రీ బసంతబిహారీ పట్నాయక్ ఎవేళ పెట్టిన తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు

రెండవ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే ఒరిస్సా వాదనకు బలం ఉన్నదనీ. అయితే స్థల పరిశీలనకు ఏర్పాటైన కమిటి నివేదిక అందేవరకూ ఆ విషయంలో తాను ఏమీట ఇవ్వజాలనని మంత్రి చెప్పారు

రూర్కెలా, దుర్గాపూర్ ఫ్యాక్టరీల విస్తరణాపథకాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దేశంలో మరో కొత్త ఫ్యాక్టరీ పెట్టే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నదనీ ఆయన చెప్పారు. మొత్తం దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఈ విషయంపై నిర్ణయం గ్రహించాలనీ. కాబట్టి పరిశీలనలో ఉన్న తీర్మానాన్ని నిర్మాణాత్మకంగా పరిశీలించాలని మంత్రి కోరారు

దానిమీద శ్రీ పట్నాయక్ తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు

అంబరనాథ్ కాల్పుల సంఘటనపై కేంద్ర మంత్రి విచారం

న్యూఢిల్లీ మే 5 (పిటిఐ)

వేతనాల చెల్లింపునకు సంబంధించిన వివాదం తీవ్రరూపం దాల్చి పోలీస్ కాల్పులకు దారితీయడం విచారకరమని కొంబాయి సమీపంలోని అంబర్‌నాథ్ సంఘటనపై నేడు లోక్‌సభలో ప్రకటనలోనూ కార్మిక మంత్రి భాదిల్కర్ అన్నారు.

ఇటీవల జరిగిన అసంఘటనపై న్యాయ విచారణ జరుపుతున్నట్టు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినదని కూడా ఆయన తెలిపారు

21 వ తేదీన ప్రధాని మదురై సందర్శన

మదురై, మే 5 (యు ఎన్.ఐ)

తమిళనాడు అధికార కాంగ్రెస్ రాజకీయ మహాసభలో పాల్గొనడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెల 21 వ తేదీన ఇక్కడికి వస్తారు

రెండు రోజులు జరిగే ఈ సభలలో రాష్ట్రరాజకీయ పరిస్థితి నిరుద్యోగసమస్య పేదరిక నిర్మూలన మొదలైన సమస్యలపై చర్చిస్తారు.

రాష్ట్రం నలమూలలనుండి 50 వేల మంది ప్రతినిధులు పాల్గొననున్నట్టు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. వి స్వామినాథన్ ప్రకటించారు

డి ఎమ్. కె కాంగ్రెస్‌ల మధ్య విభేదాల అనంతరం జరుగుతున్న సభ జరగడం ఇదే ప్రథమం

ఖనిజాల అభివృద్ధి కార్పొరేషన్ ఆఫీసు నగరానికి మార్పు

హైదరాబాద్, మే 5 (యు ఎన్ ఐ)

జాతీయ ఖనిజాల అభివృద్ధి కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని న్యూఢిల్లీ నుండి హైదరాబాద్‌కు మార్చారు.

మహరంజాహీల్రోడ్డులోగల ఈ కార్యాలయంలో మూడు వందల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

ఈ కార్యాలయం పని చేయడం అప్పుడే ప్రారంభమైనదని కూడా నిర్మాణానికి గృహ వసతులు కూడా నగరంలో లభించాయి.

ఆదివారం విద్యుచ్ఛక్తి సరఫరా ఉండని ప్రాంతాల పట్టిక

హైదరాబాద్, మే 5

రాజానగర్, ఆశ్రమ్, హుసేన్‌సాగర్ రైల్వేస్టేషన్: అలావుద్దీన్ ఐస్ ఫ్యాక్టరీ బేగంపేట, ప్రకాశనగర్: పాడగడ్డ కాలనీ, వికారుల్ మాస్కాలన్, బేగంపేట లో కొంతభాగం, బ్రాహ్మణవాడి, పబ్లిక్ స్కూల్. హైతిలాల్‌నగర్. హాంగర్స్ ప్రాంతంలో ఈనెల 7వ తేదీ ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేస్తున్నట్టు డివిజనల్ ఇంజనీర్ తెల్పుతున్నారు.

చెరుకు పంటకు నీటి సరఫరాకై నారాయణరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ మే 5

నిజామ్‌సాగర్ ఆయకట్టులోని చెరుకు పంటకు ఈ నెలలో ఒకటిరెండు తడులకు నీరు సరఫరాచేసి ఈ పంట దెబ్బతినకుండా కాపాడాలని శాసనసభ్యుడు శ్రీ యం. నారాయణరెడ్డి రాష్ట్ర వ్యవసాయానికి విజ్ఞప్తి చేసారు.

రెండు వారాలుగా సీపులేనందున పంటలు ఇప్పటికే ఎండిపోతున్నదనీ. ఇప్పుడు కూడా నీరు సరఫరాచేయని పక్షంలో వచ్చే కొద్దువేల ఎకరాల విస్తీర్ణంలోగల చెరుకు పంట దెబ్బతింటుందనీ, మూడుకోట్ల రూపాయల నష్టం తప్పదనీ తెల్పేందుకే సంబంధించిన ధర్మ సూత్రాలను శోధించడానికి ఇది సమయంకాదనీ నీటిసరఫరాకై ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొనాలని శ్రీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో అన్నారు.

కంటోన్మెంటు మురికి పేటలలో పౌర సౌకర్యాలకై తెలంగాణ ప్రాంతీయ సంఘనిధికై విజ్ఞప్తి

పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని బోర్డు తీర్మానం

(ఆంధ్రభూమి వార్తలు)

సికింద్రాబాద్, మే 5

సికింద్రాబాదు కంటోన్మెంటు ప్రాంతంలో నిరుద్యోగం ప్రబలిపోయినందుకు బోర్డు సభ్యులు మాసబాబీ సమావేశంలో తీవ్ర ఆందోళన ప్రకటించారు

సమావేశానికి ఓగేడియర్ ఎం కె బాలచంద్రన్ అధ్యక్షత వహించారు

ఉద్యోగాలివ్వడంలో కంటోన్మెంటు ప్రాంతానికి చెంది ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలో పేరు నమోదు చేయించుకొన్నవారికి ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికాధికారులను, పారిశ్రామిక సంస్థలను కోరుతూ ఉపాధ్యక్షుడు శ్రీ బి ఎస్ వెంకటస్వామి ప్రతిపాదించిన తీర్మానాన్ని బోర్డు ఆమోదించినది శ్రీ జె వీరయ్య తీర్మానాన్ని బలపరిచారు

చిన్న తోకట గ్రామంలో పారిశుధ్య సంక్షేమశాఖ పథకం క్రింద 120 ఇళ్ళు నిర్మించడానికి జిల్లా పరిషత్తు పంపిన లేఔట్‌ను బోర్డు మంజూరుచేసింది కంటోన్మెంటు ప్రాంతంలో సాంఘిక సంక్షేమ శాఖ తరఫున నిర్మిస్తున్న మొట్టమొదటి కాలనీ ఇది.

కంటోన్మెంటు ప్రాంతంలోని మురికి పేటలలో పౌర సౌకర్యాలు కల్పించడానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా తెలంగాణ ప్రాంతీయసంఘాన్ని కోరుతూ శ్రీ జి ఎమ్ అయ్యా పవేశపెట్టిన తీర్మానాన్ని కూడా బోర్డు ఆమోదించినది శ్రీయులు బి. సి వెంకటస్వామి. జి ఎస్. వీరయ్య తమ తీర్మానాన్ని బలపరచారు.

బోర్డు శ్రీ బి. ఎస్. వెంకటస్వామిఅధ్యక్షతన సమావేశమై దరాంశ వర్ధతికి అనుగుణంగా ఆర్థికాయి పెర్సోనలను మార్చాలని నిర్ణయం గైకొన్నది. ప్రజాభిప్రాయ సేకరణకై బోర్డు ప్రకటనకూడా జారీ చేసింది

తెలంగాణా సిబ్బంది ఫిర్యాదుల సంఘం గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 5

తెలంగాణా సిబ్బంది ఫిర్యాదుల పరిశీలనకై ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార కమిటి గడువును జూన్ నెలాఖరు వరకు పొడిగించారు.

గత ఆగస్టు నెలలో ఈ కమిటీని పునర్నిర్మించి అంపాబాద్ హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ నసీరుల్లా బేగ్‌ను అధ్యక్షులుగా శ్రీ సి నరసింహమును, శ్రీ కృష్ణస్వామి అయ్యంగారిను సభ్యులుగా నియమించారు.

పొదుపుచర్య పేరుతో సిబ్బంది తొలగింపు పట్ల ఆందోళన

హైదరాబాద్ మే 5

విద్యుచ్ఛక్తి బోర్డులో పనిచేసే నాలుగవ తరగతి కార్మికుడిని పొదుపుచర్యలో భాగంగా ఉద్యోగంనుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలని విద్యుచ్ఛక్తి బోర్డు నాలుగవతరగతిసిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ పి. శంకరీ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. కృష్ణ విజ్ఞప్తి చేసారు.

మూడుసార్లు ఓడి, మళ్ళీ లోక్‌సభకు పోటీ

కాన్పూర్, మే 5 (యు ఎన్ ఐ)

వరుసగా మూడుసార్లు లోక్‌సభ ఎన్నికలలోను. ఒకసారి రాష్ట్రపతి పదవికి పోటీచేసి ఓడిపోయినప్పటికి మొక్కవోని ధైర్య విశ్వాసాలతో హరేరామా అనే భగవతి ప్రసాద్ దీక్షిత్ మధ్యప్రదేశ్‌లోని ఇందోర్‌నుండి లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికలోపోటీ చేయదలచినట్టు ప్రకటించారు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి కార్యకర్తలు స్వీకరించిన శ్రీ పి. సి సేథీ రాజీనామావల్ల యీ ఉప ఎన్నిక జరుగుతున్నది

శ్రీ దీక్షిత్ ఒక ప్రకటన చేస్తూదేశంలో జరుగుతున్న ఎన్నికలన్నీ తలపని భారతదేశంలో ప్రజాస్వామ్యం మోసమని. దాన్నొక్కడే యీ పోరాటం కొనసాగించగలనని అన్నారు.

చెరుకురసం విక్రేతల సంఘం

హైదరాబాద్. మే 5

నగరంలోని చెరుకు రసం విక్రేతలు శ్రీ ఎమ్ నరసింహ అధ్యక్షతన సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసారు

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు అధ్యక్షుడు శ్రీ ఎమ్. నరసింహ. ఉపాధ్యక్షుడు శ్రీ కేశవులు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె లక్ష్మీపతి అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కె రాజయ్య కోశాధికారి శ్రీ రాములు సహాయదారు శ్రీ పి రామస్వామి వరి ఏడుగురు కార్యవర్గ సభ్యులనుకూడా ఎన్నుకున్నారు

కార్యాలయాన్ని కరీంగూడలో ఏర్పాటు చేయాలనీ, సంఘాన్ని రిజిస్టర్ చేయాలని వారు నిర్ణయించారు.

వేసవికాలములోధరించుటకు ఎన్నుకొనదగిన-

విదేశములకుఎగుమతి చేయబడుచున్న

హైండ్లూమ్ సూటింగ్స్ షర్టింగ్స్

(యు.పి.హైండ్లూమ్స్ ప్రింటెడ్ షర్టింగ్స్)

మావద్దలభించును

రేఖా క్లాత్ ఎంపోరియమ్

రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్

ఫోన్: 73064

"BREEZE"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

R.C. No. 5386 M.1/71 తేది: 2-5-1972

ఎండిన తునికి ఆకు కొనుగోలు చేయుటకు టెండర్లు కోరబడును జారీ చేసిన నోటీసు:-

యూనిట్ నెం 1 లో 4 మహబూబ్‌నగరులో కొనుగోలు లేక సేకరించబడి గోనె సంచులలో నిల్వచేయబడిన ఎండిన తునికి ఆకు కొనుగోలుకై ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా అటవీ ఉత్పత్తుల [తునికి ఆకుల వ్యాపారబదిలీకరణ] నిబంధనలు 1970 క్రింద నమోదు చేసికొనబడిన బీడి ఉత్పత్తిదారుల నుండి లేక తునికి ఆకు వగుమతిదారునుండి సీలు వేసిన టెండరు కోరబడుచున్నవి యాయూనిట్లకు సంబంధించిన వివరములు 26-11-71 తేదీన ప్రచురితమైన ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రము, రెండవభాగములోని నెం. 70 లో ప్రచురితమైనతేదీ 26-11-71 న తేదీన ప్రభుత్వ ఆహార మరియు వ్యవసాయ శాఖ జారీ చేయబడిన G.O.Ms. 1577 లో ఆమోదించబడిన టెండరు పరతులు నిబంధనలు. అగ్రిమెంటు పత్రము మరియు టెండరు నమూనాలు ప్రభుత్వ అటవీశాఖాధికారి హైదరాబాదు సర్కిల్ కార్యాలయములో గాని లేక డివిజన్ అటవీ శాఖాధికారి మహబూబ్‌నగర్ మరియు హైదరాబాదు డివిజన్ కార్యాలయములోగాని పొందవచ్చును

టెండరు అటవీశాఖాధికారి హైదరాబాద్ సర్కిల్ కార్యాలయములోగాని లేక డివిజన్ అటవీ శాఖాధికారి, మహబూబ్‌నగర్ మరియు హైదరాబాదు డివిజన్ కార్యాలయములోగాని మంగళవారము తేది 9-5-1972 సాయంత్రము 5-00 గం॥ సమయము వరకు స్వీకరించబడును

టెండరు హాజరైన టెండరుదారు సమక్షములో అటవీశాఖ ప్రధానాధికారి కార్యాలయము హైదరాబాదు నెం. 4 లో ఐదవ వారము తేది 10-5-1972 ఉదయము 11-00 గంటలకు తెరువబడును.

సం॥ ఎ. కె. మాథుర్

అటవీ శాఖాధికారి

హైదరాబాదు సర్కిల్

హైదరాబాదు

(DIPR: 137)

మేలురకం: అగ్‌మార్క్ చేసిన

"విజయ నూనె"

ప్రభుత్వ పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీ ఉత్పత్తి

విజయవాడ

నెట్ 1 కిలోగ్రామ్ టిన్నుల్లో సీలుచేసి ప్యాక్ చేయబడినవి.

అమ్మకంపన్నులోనూహా చిల్లరధర రు: 13-00.

హైదరాబాద్: సెక్రటేరియట్ ఎదుట వున్న

ఆంధ్రప్రదేశ్ మిల్క్ కమీషనర్‌ను సంప్రదించండి:

డీలర్ల షరతులకు ఫోన్: 37030.

ఆర్. కె. ఇంటర్నేషనల్ మ్యూజికల్ ట్రూప్ సరికొత్త పర్యాయం సగర్వంగా సమర్పిస్తున్నారు.

హైదరాబాద్‌లో ప్రథమ పర్యాయం

"ఏడ్రీమ్ నైట్ ఇన్ బాంబే"

(15 మంది తారలతో బజాజ్ మ్యూజికల్‌పార్టీ)

పాటలు: లత (ఏ ఐ ఆర్)

సురేష్‌కుమార్ (కిషోర్‌కుమార్. మహమ్మద్‌రఫీ. వాయిస్)

నృత్యాలు: సీమ (కథక్ పద్ధతి, పెహదాన్ ఫిలిమ్‌సార్)

మరియు పట్ని. ప్రమోదిని ప్రముఖ చలనచిత్ర నర్తకీమణులు

జానీవిస్కీ (ప్రముఖ హాస్యనటుడు)

చలనచిత్రనర్తకి

"సీమ"

చూచి, ఆనందించండి

రవీంద్రభారతిలో నేడు రాత్రి 9-00 గంటలకు

మరియు

గాంధీభవన్ థియేటర్‌లో

రేపు (ఆదివారం) రాత్రి 9-00 గంటలకు

రిజర్వేషన్: అడ్వాన్స్ బుకింగ్‌కు ఫోన్: 46203

ఎడ్మిషన్ రేట్లు:- రు. 15/- 10/- 5/-

టికెట్లు రెండు ప్రదేశాలలో ఉ: 10-00 నుండి రాత్రి 9-00 గంటల వరకు లభిస్తాయి.

వరదేశిరాజ్ ఆర్గనైజర్

(B.A.P.)

తంతి తపాలా శాఖ

కావలెను

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్ట్‌లో (ఎస్‌సికి 2, ఎస్ టి కి 2 ఎక్స్-సర్వీస్‌మన్ 1 మరియు ఒకరికి 8/13 టెలిఫోన్ ఇన్‌స్పెక్టర్లు ఎస్‌టి అభ్యర్థులు తిగినవారు ఒకేసారి ఎస్‌టి కి రిజర్వు అయిన 2 పదవులు 1 దానికి విరుద్ధంగా పరిశీలించుటకు ఎస్‌సి అభ్యర్థులు కూడా అర్హులు.

జీతం స్కేలు: రు: 150-5-160-8-240-ఇబి-8-280-10-300 మరియు వర్తించే మామూలు అలవెన్సులు

1-7-72 తేదీకి వయస్సు 18-24 సం॥ మధ్య వుండవలెను పెర్సోనల్ తరగతులు-జాతులకు 5 సంవత్సరాల అధిక వయోపరిమితి ఎక్స్-సర్వీస్‌మన్‌కు తమ మిలిటరీ సర్వీసు కలుపుకొని 3 వ వత్సరాలు సడలింపు లేదు

కనీస విద్యాయోగ్యతలు: అభ్యర్థులు తప్పనిసరిగా (ఎ) ఇంటర్మీడియట్ సైన్సు లేదా సమానమైన పరీక్ష పాసైన వారు (బి) పరీక్షల్, లెక్కలు సబ్జెక్టులుగాను (బి) పరీక్షల్, లెక్కలు సబ్జెక్టులుగా మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తిచేయుట (సి) కేంద్ర ప్రభుత్వంచే గుర్తించిన ఇంజనీరింగ్‌లో డిప్లమా (డి) పరీక్షల్, లెక్కలు సబ్జెక్టులుగా పి-ఇంజనీరింగ్ కోర్సు విజయవంతంగా పూర్తిచేసి వుండవలెను

ఎన్నిక: ఇంటర్మీడియట్ సైన్సు పరీక్షలోను/పరీక్షల్ లెక్కలలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరం పరీక్షలో యీ మొదటి సంవత్సరం యూనివర్సిటి పరీక్షగా నిర్వహించిన పక్షంలో లేదా హయ్యర్ సెకండరీ లేదా సమానమైన పరీక్ష యూనివర్సిటిదే మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహించిన పక్షంలో అభ్యర్థి పరీక్షల్ లెక్కలలో మొదటి సంవత్సరం డిగ్రీకోర్సు/ఇంజనీరింగ్‌లో డిప్లమా పరీక్ష/పరీక్షల్ లెక్కలతో పి ఇంజనీరింగ్ కోర్సులో పరీక్ష విజయవంతంగా పూర్తిచేసినట్లు అధికారి నుండి సర్టిఫికెట్ పొంది వంపిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగును

లెక్కలు పరీక్షల్‌తో బి ఎ బి ఎస్ సి లేదా బి ఎస్ సి (ఆనర్స్) ఎమ్ ఎ/ఎమ్. ఎస్. సి లెక్కలు, పరీక్షల్‌తో ఉన్నత యోగ్యతలు క్రీడా యోగ్యతలుగా యిచ్చిన బోనస్ మార్కులు.

గత రిక్రూట్‌మెంటులో ఇతర కమ్యూనిటీలు 77.6% మార్కులు పొందినవారు ఎస్ సి. అభ్యర్థులు 65.4% మార్కులు పొందిన వారు మరియు ఎక్స్-సర్వీస్‌మన్ అభ్యర్థులు 68% మార్కులు పొందిన వారు ఎన్నికైనారు ఎస్ టి అభ్యర్థులు ఎన్నిక కాలేదు

శిక్షణ: ప్రస్తుతం 1972 జూన్ నెలలో శిక్షణ ప్రారంభమగును శిక్షణ కాలం 9 నెలలు స్టైపెండ్ నెలకు రు: 100/-

సర్వీసు పద్ధతి: మామూలుగా అభ్యర్థులు హైదరాబాద్ టెలిఫోన్ డివిజన్‌లో నియమింపబడుదురు. అయితే ఇండియాలో ఎక్కడికైన మార్పు చేయబడవచ్చు

టెరిటోరియల్ ఆర్మీ 1948 చట్టం మరియు బాధ్యత నిబంధనలలో పేర్కొన్న కాలానికి పి అండ్ టి (టెరిటోరియల్ ఆర్మీ/సిగ్నల్ యూనిట్లలోను సర్వీసు చేయవలసిందిగా కోరే యెడల సిద్ధపడి వుండవలెను.

దరఖాస్తులు:- నిర్ణీత పారం రు: 5/- (ఎస్ సి/ ఎస్ టి అభ్యర్థులకు రు: 1-25) పారం ఏ సి జి-67లో సగము టెలిచిన పోస్టాఫీసు రసీదు చూపించి డిస్ట్రిక్టు మేనేజరు టెలిఫోన్స్ హైదరాబాద్-38 నుండి పొంది పంపవలెను దరఖాస్తు పోస్టల్ ఆర్డరు లెక్కల ద్వారా పెరం అంగీకరించరు దరఖాస్తు పారాలు పోస్టు ద్వారా కూడా పొందవచ్చును అట్టి అవసరానికి రిజిస్టర్డ్ పెంట 24 సె మీ × 10 సె మీ సైజు సొంతవి లేని స్వంత అడ్రసుగల కవరు జతపరుచ వలెను

ప్రభుత్వ సర్వీసులో వున్నవారు దరఖాస్తులు తమ అధికారి ద్వారా పంపవలెను ఎక్స్-సర్వీస్ మన్ దరఖాస్తు పారం పైన అట్టి వారు ఎక్స్-సర్వీస్ మన్ అని పేర్కొనవలెను

దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది కోరబడిన దాక్యుమెంట్లతో పూరిచేసిన దరఖాస్తులు వేరుగా గాని లేదా సమీపమున వున్న ఎ.పాయ్‌మెంటు ఎక్స్ఛేంజి ద్వారా గాని డిస్ట్రిక్టు మేనేజర్ టెలిఫోన్స్ హైదరాబాద్-38 కు 26-5-72 తేదీలోగా అందజేయగలెరు.

davp-711(26)/72

విల్స్ బ్రిస్టల్ ఆ ధరలో అత్యధిక

లక్ష్మీనారాయణ సహస్ర హోమకుండ క్రతువు

తిరుపతి మే 5

లోక కళ్యాణార్థం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానాల రామానుజయ్యంగార్ స్వామి వారి తిరుమల కొండపైన జూన్ 28వ తేదీ నుండి జూలై 10వ తేదీవరకు శ్రీ లక్ష్మీనారాయణ సహస్ర హోమకుండ క్రతువు జరిపిస్తున్నారు

ఈ సందర్భంలో ఒక్క దర్శనంకూడా ఏర్పాటు చేస్తున్నారు దీనిలో వేదాలు పారాయణం, వైఖానస శైవ ఆగమ శాస్త్రాలను పఠిస్తారు రోజూ వందలాది ప్రవచనాలు జరుగుతాయి వుసిక్కియాలను కూడా ఏర్పాటు చేస్తారు

గవర్నరు శ్రీ ఖుర్షీదూబాయ్‌దేశాయ్ ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు

ఈ ఉత్సవానికి వచ్చే విరాళాలకు ఆదాయం పన్ను మినహాయింపుఉంటుంది

ప్రధాని ఇందిరాగాంధీకి ఇటీవల బెంగుళూరు విమానాశ్రయంవద్ద హిందూస్తాన్ ఎయిరోనాటిక్స్ కార్మికసంఘ ఉపాధ్యక్షుడు శ్రీరామమూర్తి సూరి 30వేలచెక్కు అందచేసినప్పటిదృశ్యం

ఫ్లైటర్‌కు 26400 క్వింటాళ్ళ గోధుమలు సరఫరా

హైదరాబాద్ మే 5 (యు ఎస్ ఐ)

సహాయ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే కమిషన్ సంస్థ ఫిజిపై గత సంవత్సరం నవంబరు నెల తరువాత విన్నెట్ ఫ్లైటర్‌కు అహార కార్పొరేషన్ 26400 క్వింటాళ్ళ గోధుమలు సరఫరా చేసినది

పి ఎల్ 480 కార్యక్రమం కింద అమెరికానుండి సరఫరాలు వచ్చినప్పుడు యీ గోధుమలను కమిషన్ సంస్థ వాటిని అహార కార్పొరేషనుకు బదులు తీర్చి వేసుంది

కానుకగా వచ్చిన ఆహారధాన్యాలను దుర్వినియోగం చేశారని గత నవంబర్ నెలలో ఆయనపై నేరుగా మోడుచేసిన తరువాతకూడా ఆయనకు సరఫరాలు అందుతూనే ఉన్నాయి

పెండ్లిండ్ల సీజన్‌కు ఇప్పుడే వచ్చాయి

బనారస్, కంచి, ధర్మవరం, బెంగుళూరు ఆర్ని, పోచంపల్లి, ప్యూర్ సిల్క్‌చీరెలు

చేనేత, నైలాన్, జార్జెట్, ఎంబ్రాయిడర్డ్. ప్యూర్ మైసూరు చిఫాన్, (ప్లెయిన్ రంగులలో) వాయిల్ అండ్ ఫుల్ వాయిల్ అన్ని రకముల చీరెలు

బనారస్, అంచులూరు: 21-00 నుండి

కాటన్, టెరికాట్, అండ్ 100% టెరిన్

సూటింగులు, షర్టింగులు

జీవన్ బదర్

తక్కువ ధరకు శ్రేష్ఠమైన వస్త్రాలు

4-5-257, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ ఫోన్: 46064

బాంబేలో 65 వ వార్షికోత్సవం
సికిందరాబాద్‌లో 30 వ వార్షికోత్సవం
సందర్భంలో

మా అభిమానులకు, శ్రేయోభిలాషులకు శుభాభినందనలు తెల్పుచూ

బాంబే స్వదేశి స్టోర్స్ లిమిటెడ్ వారు

1-5-72 నుండి 20-5-72 వరకు

గొప్ప అమ్మకం

5% నుండి 25% వరకు

తగ్గింపు ప్రకటిస్తున్నారు.

ఒకే ప్రదేశంలో మేలురకం వాణిజ్యవస్తువులు సేకరించిన

బాంబే స్వదేశి స్టోర్స్‌కు విచ్చేయండి

BOMBAY FOR SWADESHI

బాంబే స్వదేశి స్టోర్స్ లిమిటెడ్

మహాత్మాగాంధీరోడ్,
సికిందరాబాద్

షోరూమ్ నెం: 1: ఫోన్: 72864
" " 2: " 73617

(A. A.)

మహికో హెచ్-4

ఇదే! అద్భుతమైన శక్తివంతమైన హెచ్-4 ప్రత్తి విత్తనములు గల మహికో సంచి!

జాగ్రత్త! విలువైన విత్తనములు కొనుముందు మహికో హెచ్-4 విత్తనము గుర్తును పరిశీలించి కొనండి.

నాణ్యమైన విత్తనమే

మహికో

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్సు కంపెని లిమిటెడ్.
పోస్టు బాక్సు నెం.27, జాల్నా (మ.రా.)



శ్రేష్ఠమైన అధికోత్పత్తి నిచ్చు సంకర జాన్న, పజ్జ, మొక్క జొన్న, గోధుమ మరియు బంగాళా దుంప, విత్తనోత్పత్తి ఏకైక సంస్థ.

IAMS-MHCO-3/72-73-TEL

హాక్ నూలుపై ఎక్సైజ్ సుంకం రద్దుకు అపరిశీలన

రాష్ట్ర చేనేతమంత్రి రాజారామ్ అభ్యర్థనపై కేంద్ర ఆర్థికమంత్రి చవాన్ హామీ

(ఆంధ్రభూమి ప్రత్యేక వార్తాదాత)

న్యూఢిల్లీ మే 5

చేనేత పరిశ్రమలో వినియోగించే అరవై కౌంట్లకు మించిన నన్నని హాక్ నూల్‌పై ఎక్సయిజ్ సుంకం రద్దు చేయాలన్న విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించి తగు చర్య గైకొంటానని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ హామీ ఇచ్చారు

ఆంధ్రప్రదేశ్ చేనేత వ్యవహారాల మంత్రి శ్రీ జి రాజారామ్ నిన్న శ్రీ చవాన్‌ను కలుసుకొని ఈ నూలుపై ఎక్సయిజ్ సుంకంవల్ల వచ్చే ఆదాయం చాలా స్వల్పమనీ ముప్పై లక్షలకుమించి ఉండదని ఇది రద్దు చేయడంవల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం తక్కువనీ కాని దీనివల్ల నేత పరిశ్రమకు కలిగే లాభం ఎక్కువనీ వివరించి ఈ సుంకాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేయగా ఆర్థికమంత్రి సావధానంగా హామీ ఇచ్చారు

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్ .. కలెక్టర్ జానకి
చిత్రాలయ .. మాయా మచ్ఛీంద్ర
వరమేశ్వరి .. కూతురుకోడలు
వూరా .. తిరుపతి కన్యాకుమారియా
ప్రభాత్ .. అత్తా మన మంచికే
రామకృష్ణ .. మేనమామ
సరస్వతి .. మాయాబజార్
లక్ష్మి .. అమరి ప్రేమ
జగదాంబ .. వజ్రాల దొంగ
మనోరమ .. పరారీ
లీలామహల్ .. దివ్యాపిటల్ సిటీ
రాజేశ్వర్ .. నంపూరు రామాయణ
మహాలక్ష్మి .. కిలాడి శంకర్
కృష్ణ .. కన్యకావాయు మేళ్లచెర
నవరంగ .. రైతుకుటుంబం

అనంతపురం జిల్లాలో బంగారం గని

న్యూఢిల్లీ మే 5

భారత భూగర్భ సర్వేసంస్థ జరిపిన అన్వేషణ ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూర్ జిల్లాలోని యెప్పమన బాక్‌లో ఉన్న రామగిరి ప్రాంతంలో 2 527 టన్నుల ముడిబంగారం ఉన్నట్లు తెలిసిందనీ ఈ ప్రాంతంలో ఒక్కొక్క మీటరు విస్తీర్ణంలో ఉన్న ముడిలోహానికి 6 9 గ్రాముల బంగారం లభిస్తుందని అంచనా వేయడిందనీ కేంద్ర ఉక్కు, గనులశాఖ సహాయమంత్రి శ్రీ పి నరసింహన్ నిన్న లోక్‌సభలో చెప్పారు ఖనిజం ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉన్నట్లు ఈవిషయంలో జరిపిన పరిశీలనలవల్ల తెలిసిందని కూడా ఆయన వెలడించారు.

భారత భూగర్భ సర్వేసంస్థ ప్రథమ దంచవర్ష ప్రణాళికా కాలంనాటి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలలో బంగారం నిక్షేపాలు కనుగొనేందుకు ఒక పద్ధతి ప్రకారం అన్వేషణ జరుపుతున్నదని కేంద్రమంత్రి చెప్పారు ప్రస్తుతం మైసూర్ రాష్ట్రంలోనూ బీహార్ రాష్ట్రంలోని సింగ్‌భూమ్ జిల్లాలోనూ మహారాష్ట్రలో నాగపూర్ జిల్లాలోని భండారాలోనూ ఈ సంస్థ "డ్రిలింగ్" పద్ధతిలో బంగారం కోసం అన్వేషణజరుపుతున్నదని కూడా ఆయన చెప్పారు

ఎల్. ఎల్. బి. పరీక్ష ఫీజు చెల్లింపు గడువు

హైదరాబాద్ మే 5

ఉస్మానియా ఎల్ ఎల్ బి ప్రథమ సంవత్సరం ఎల్ ఎల్. ఎమ్ (ప్రివియస్) పరీక్షలకై ఫీజులు చెలించే ఆఖరు తేది ఈనెల 12గా నిర్ణయించినట్లు యూనివర్సిటి పరీక్షా విభాగంనుండి వెలువడిన ప్రకటన తెలియజేసింది.

ఆరోగ్యానికి మార్గదర్శకులు

రాయ్ మెడికల్ హాల్

గత 25 సంవత్సరాలనుండి
[స్థాపితం: 1950]

సంతోషప్రదమైన జీవితానికి ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ రాయ్ (గవర్నమెంట్ రజిష్టర్డు) 25 సంవత్సరాల అనుభవం కలిగివున్న వారితో స్వయంగా సంప్రదించండి

ఎంతటి క్లిష్టమైన వ్యాధినైనా ప్రత్యేక చికిత్స ద్వారా నయం చేయగలరు మా చికిత్సవల్ల మీకు సమ్మతం కలుగునని వెంటనే సంప్రదించి లాభం పొందండి. సరాల బలహీనతకు విద్యుత్ పరికరాల ద్వారా చికిత్స చేయబడును.

సంప్రదించు వేళలు: ఉ: 8-00 నుండి 1 గంట సా: 4-00 నుండి 9-30 ఆదివారాలు పనిచేయబడును

రాయ్ మెడికల్ హాల్

మొదటి అంతస్తు: సెయింట్ మేరీరోడ్
(మనోహర్ టాకీసువద్ద)
సికిందరాబాద్: (ఫోన్: 72184)

నగరంలో నేడు

శ్రీ రాధాసహిత శ్రీ కృష్ణ దేవాలయం: సాయంత్రం 6-30 గంటలకు శ్రీ పి వి రమణ శర్మ బృందం "భక్తి గీతాలు" కార్యక్రమం

శ్రీ వేంకటేశ్వర దేవాలయం: సాయంత్రం 6-30 గంటలకు శ్రీ వేదాంతం జగన్నాథ శర్మ బృందం "భక్తి గీతాలు" కార్యక్రమం

శ్రీ రామకృష్ణ మఠం: సాయంత్రం 6-30 గంటలకు స్వామి సత్యదేవానంద "ఆధ్యాత్మ రామాయణం" ప్రవచనం

శ్రీ రామకృష్ణ మిషన్ సేవాశ్రమ